నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

• జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ - మిడ్జిల్

అర్హులైన పేదలందరికీ రాజకీయాలకతీతగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో స్థానిక ప్రజాప్రతిలో కలిసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద లందరూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని తెలి పారు. ప్రజా సేవకుడిలా ప్రజలకు పనిచేస్తానని తెలిపారు. పేదల సంక్షే మం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. లబ్ధిదారుల నుండి అప్లికేషన్లను స్వీకరించారు అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అంతకుముందుకు ఎంపీపీ మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి అర్హులైన పేదలందని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. మండల కేంద్రంతోపాటు బోయినపల్లి, దోనూరు చిలువేరు గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు నాయక్, ఎంపీడీవో సాయి లక్ష్మి ఎంపీ ఓ అనురాధ, ఎంపీటీసీ సభ్యులు గౌస్, రాజారెడ్డి నరసింహ, కాంతమ్మ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : గత పదేళ్లగా ప్రజలకు సరైన సంక్షేమ ఫలాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు ప్రజా పాలన గాడిలో పడిందని ఇక నిరుపేద సామాన్య ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారంరాజాపూర్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య గ్రామ సర్పంచ్ యాదమ్మ శేఖర్ జీవన్ రెడ్డి మాజీ సర్పంచ్ తోపాటు వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు అభిమానులు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు నాయకులు, కార్యకర్తలు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు, పలువురు అధికారులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లు చెల్లించాలి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే కలెక్టరేట్ ముందు ధర్నా చేపడతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హెచ్చరించారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన వంట నిర్వాహకుల సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా కూరగాయల గుడ్ల బిల్లులు రాకపోవడంతో వంట నిర్వాహకులు అప్పులు చేసి ఫైనాన్స్ ల ద్వారా మూడు రూపాయిల నుంచి ఐదు రూపాయలకు అప్పులు తెచ్చి పుస్తెలతాడులు కుదువ పెట్టి అప్పులు తెచ్చి కూరగాయలు గుడ్లు, విద్యార్థులకు పెడుతున్నారని తెలిపారు. గత ఆరు నెలలుగా బిల్లులు రాకపోవడంతో తీవ్ర మానసిక ఇబ్బందులకు, కుటుంబాల్లో ఘర్షణతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులు గుడ్లు పెట్టకపోతే మిమ్మల్ని తొలగిస్తామని బెదిరిస్తున్నారని. బిల్లులే రానప్పుడు ఎన్ని రోజులని పని చేస్తారని .గత 2022 జూలై నుండి దాదాపు మూడేళ్లుగా జీతాలు లేవని, అసెంబ్లీ సాక్షిగా పెంచిన జీతాలు కూడా నేటికీ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా పెండింగ్ బకాయిలు వేతనాలు తక్షణమే చెల్లించాలని. లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ ముందు ముట్టడి కార్యక్రమం చేస్తారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంతో సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాజ్ కుమార్ ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్ధమ్మ, అరుణ పట్టణ నాయకులు కుర్షీద్ బేగం,నరసమ్మ ,కవిత సునీత ,జయమ్మ వాణి యాదలక్ష్మి యాదమ్మ ,చంద్రకళ సుజాత, పాల్గొన్నారు .

'తబ్లిఖ్ జమాత్ సంస్థపై దుష్ప్రచారాన్ని మానుకోండి '

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తబ్లిఖ్ జమాత్ సంస్థపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక వేత్త, కాంగ్రెస్ నాయకుడు హనీఫ్ అహ్మద్ హితవుపలికారు. గురువారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం సమాజంలో తబ్లిఖ్ జమాత్ కు ఘనమైన చరిత్ర ఉందన్నారు. సమాజంలో సంస్కరణలు తీసుకొచ్చే సంస్థ తబ్లిక్ అని, దీనిపై విషప్రచారం చేయడం సరి కాదన్నారు. తబ్లిఖ్ జమాత్ కు రాజకీయాలతో సంబంధం ఉండదని, ఒక అధ్యాత్మిక సంస్థను పట్టుకొని ఇష్టానుసారంగా మాట్లాడడం బండిసంజయ్ కు తగదన్నారు. తబ్లిఖ్ సంస్థ సభకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని బండి సంజయ్ చెప్పడం సమంజసం కాదన్నారు. నిరుపేద ముస్లింల సంక్షేమానికి , ఆధ్యాత్మిక సంస్థల సభలకు వక్ఫ్ బోర్డ్ నిధులు విడుదల చేస్తుందన్నారు. అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు నుంచి తబ్లిఖ్ జమాత్ కు నిధులు మంజూరు చేశారని, దీనికి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండ దన్నారు. వక్ఫ్ బోర్డు నిధుల కేటాయింపు పై మాట్లాడే అధికారం ఎవరికి లేదన్నారు.ఈ విషయాన్ని మరిచిన బీజేపీ ఎంపీ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.తబ్లిక్ సంసపై బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు, వెంటనే విరమించుకోవాలని హనీఫ్ అహ్మద్ డిమాండ్ చేశారు.

'కాంగ్రెస్ హయాంలోనే దేశంపురోభివృద్ధి'



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించిందని, ప్రపంచ దేశాలతో పోటీపడేలా నిలిచిందని దేవరకద్ర ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అరాచకపాలనను ప్రజలు అంతమొందించి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రజాపాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్. నాయకులు ఎన్పీ.వెంకటేశ్, చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, అన్వర్ పాషా సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, అబ్దుల్ హక్, రాములుయాదవ్, అవేజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ- బాలానగర్ /రాజాపూర్

నవతెలంగాణ 2024 క్యాలెండరును జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గురువారం రాజాపూర్ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆవిష్కరించారు. రాజపూర్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య సర్పంచి యాదమ్మ ,శేఖర్ బాలానగర్ నవ తెలంగాణ విలేకర్ యాదయ్య, రాజాపూర్ విలేకరి చందర్ నాయక్ ఉన్నారు.



హామీల అమలుకు శ్రీకారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సంక్రాంతికి నెల రోజుల ముందే పండగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది.ఇచ్చిన హామీలలో ఒకటైన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఆరోగ్య భీమా కింద రూ.10 లక్షలు ఇచ్చే పథకం ఈనెల తొమ్మిది న ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండే అమలు మొదలైంది. మిగిలిన ఐదు పథకాలకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం మొదలైంది.

- ఇప్పటికే ఆర్టీసీ ఉచిత ప్రయాణం ఆరోగ్య భీమా అమలు
- గ్రామాలల్లో దండోరా ద్వారా చాటింపు
- అర్హుల నుండి దరఖాస్తుల సేకరణ
- గ్రామ సభలలో ఎంపిక
- హామీ అమలు పట్ల అనేక విమర్శలు



నవ తెలంగాణ మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి / కల్వకుర్తి టౌన్

తెలంగాణలో జరిగిన ఎన్నికలకు రాజకీయ పార్టీలు ఓరాహెూరి ప్రచారం చేసి అనేక వాగ్దానాలు ఇచ్చింది. టిఆర్ఎస్ కాంగ్రెస్ లు ఇచ్చిన హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఈనెల తొమ్మిదిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలు చేసింది. ఉచిత ప్రయాణంతోపాటు ఆరోగ్య బీమా కింద పదిలక్షల హామీని అమలు చేసింది. గురువారం నుండి మిగతా హామీల అమలుకు శ్రీకారం చుట్టింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా 2500 నెలకు 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇస్తారు. నెలలో ఒక కుటుంబానికి అవసరమైన గ్యాసును ఒక బండకు రూ 500ల కే అందజేస్తారు. ఇక రెండో హామీ కింద రైతు భరోసా కోసం ప్రతి రైతుకు సంవత్సరానికి ఎకరాకు 15000 చెల్లిస్తారు. వ్యవసాయ కూలీలకు ఒక కుటుంబానికి రూపాయలు 12,000 వేయడానికి చెల్లిస్తారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎస్సీ ఎస్టీలకు 6 లక్షలు నిరుపేదలకు 5 లక్షలు. అందజేస్తారు. ఇంటి జాగా లేనివారికి 250 గజాల స్థలాన్ని సైతం ఉచితంగా పంపిణీ చేస్తారు. గృహజ్యోతి పథకంలో భాగంగా ఒక కుటుంబానికి 2500 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా సరఫరా చేస్తారు. చేయూత పథకంలో భాగంగా వృద్ధులు వితంతులు వంటరి మహిళలకు నాలుగు వేలు వికలాంగులకు 6000 లు ఇస్తారు. వీటితోపాటు రెండు లక్షల రుణ మాఫీ కార్పొరేట్ విద్యకు ఆర్థిక సాయం ఇలా ఎన్నో మేనిఫెస్టోలో లేనిది సైతం ఇస్తామంటున్నారు.



ఒక దరఖాస్తు ద్వారానే

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు పేదలను నిజమైన అర్హులను గుర్తించడానికి ఒక విధానాన్ని అమలు చేస్తుంది. ఒకే దరఖాస్తు ద్వారా ఐదు హామీలను గుర్తించేలా అధికారులకు ఒక ఫార్మాట్ ఇచ్చింది. ఈ ఫార్మాట్ ద్వారా రేషన్ కార్డు ఆధార్ కార్డు తో పాటు ఇతర ఆధారాల ద్వారా అర్హులను గుర్తించాల్సి ఉంది. ప్రత్యేకంగా రాజకీయాలకతీతంగా జరిగే లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి రాజకీయ ప్రమేయాలు ఉండవని చెబుతుంది. 90 రోజులలో దరఖాస్తుల పరిశీలన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయి పథకాలు అందేలా చర్యలు తీసుకు ంటామని చెబుతున్నారు.

ముందుగా దండోరా ద్వారా గ్రామాలలో చాటింపు చేసి చావిడి దగ్గరకు ప్రజలను పిలిపించి గ్రామసభను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంది. 100శాతం పారదర్శకంగా జరిగే లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ నాయకుల ప్రమేయం ఏ మాత్రం ఉండదు.

గ్రామ సభలతో హడావుడి



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దరఖాస్తుల ను అందజేయడంలో గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నారు. మొదటిరోజు గ్రామ సభలో మంత్రులు ఎమ్మెల్యేలు లబ్ధిదారుల చేత దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులు ఏమైనా పొరపాట్లు ఉంటే గ్రామసభలోనే సరిదిద్దుతారు. కల్వకుర్తి మండలం జయప్రకాష్ నగర్ తండా లో జరిగిన గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలులో పారదర్శకత లేకుండా చేశారని ఇప్పుడు నీతి నిజాయితీతో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని భరోసా ఇచ్చారు. ఒకరోజు ప్రక్రియతో ఎంపిక పూర్తి కాదని లబ్ధిదారులు ఎటువంటి గాబరా చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మీరు మా మీద నమ్మకంతో నాయకులను ఎన్నుకున్నారని అంతే నమ్మకంతో సంక్షేమ పథకాలను అమలు చేసి మా యొక్క చిత్తశుద్ధిని అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 14 నియోజకవర్గాల పరిధిలో కొంతమంది మినహా స్థానికంగా ఎమ్మెల్యేలు ఉండి సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధిదారుల ఎంపిక దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశవ్యాప్తంగా వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ భారతదేశ ప్రజాస్వామిక రక్షణ పౌర హక్కుల కోసం ఇండియా కూటమితో కలసి బిజెపి గెలుపును అడ్డుకుంటామని సీపీఐ(ఎం) పోలిటీ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో కే గోపాల్ అధ్యక్షతన జిల్లా సమావేశంలో ఆయన ప్రసంగించారు. నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో ఈ దేశంలో 15 నుండి 20 మంది పెట్టుబడుదారుల ఆస్తులు 16 లక్షల కోట్లకు పెరియాయని వారు అన్నారు. అందులో ఆదాని, రిలయన్స్ పెట్టుబడుదారులు ఈ దేశంలని ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని తక్కువ సమయంలో కోట్లకు పరిగెత్తారని విమర్శించారు.అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమీక్ష నిర్వహించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు ,కార్మికుల వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాలు గెలిచిందన్నారు.. కాంగ్రెస్ పార్టీకి 64 స్థానాలు టిఆర్ఎస్ 39 స్థానాలు వచ్చాయని తెలిపారు. రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా పెద్దగా వ్యత్యాసం లేదన్నారు. సీపీఐ(ఎం) స్వతంత్రంగా పోటీ చేసి బలం పెంచుకునేందుకు కృషి చేసిందన్నారు. గత ప్రభుత్వ నియంతృత అహంకార పాలనకు ప్రజలు ఓట్లతో తగిన బుద్ధి చెప్పారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నమ్మకాన్ని నెరవేర్చే విధంగా పాలన కొనసాగించాలని కోరారు.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు సీనియర్ ఆర్ రాం రెడ్డి ,పార్టీ కార్యదర్శులు సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, పద్మ, చంద్రకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవ తెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని విజయ డైరీ మేనేజర్ యాకన్న గురువారం ఘనంగా సన్మానించారు. ప్రజా పాలన సభ కల్వకుర్తి మండలం జయప్రకాష్ నగర్ తండాలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారిని పలువురు సన్మానాలు సత్కారాలతో గౌరవించారు. ఈ సందర్భంగా విజయ డైరీ మేనేజర్ సైతం శాలువా కప్పి సన్మానించారు పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో నేటి నుండి శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్ కల్వకుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి జిల్లెల్ల రాములు మాజీ సర్పంచ్ మున్సిపల్ కమిషనర్ స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సింగరేణిలో ఏఐటియూసి గెలుపుపై కార్మికుల సంబరాలు

మహబూబ్ నగర్ : సింగరేణి నల్ల నేల సిగ పై కార్మిక వర్గ పోరాటాల కేతనం ఏఐటీయూసీ ఎర్ర జెండా భారీ మెజార్టీతో విజయకేతనం ఎగరవేయడం యావత్ కార్మిక వర్గ పోరాటాలకు నూతన ఉత్తేజం కల్పిస్తూ కొత్త జవసత్వాలు నింపుందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. సింగరేణి బొగ్గు గనులో తెలంగాణ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ భారీ గెలుపు నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్మికులు విజ యోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు రంగన్న,బాలరాజ్, యాదయ్య,భీమన్న, సంధ్యా,జంగమ్మ,అనిత,వెంకటమ్మ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీలకు అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తుల స్వీకరణ

-జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని షా షాబ్ గుట్ట వద్ద ఉన్న తండాలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభకు హాజరయ్యారు. నూతన ప్రభుత్వం ఆయా పథకాల లబ్ధికి గాను ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నదని, అర్హులైన లబ్ధిదారులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమ నిర్వహ ణలో భాగంగా జిల్లాలోని 17 మండలాలు, 3 మున్సిపల్ ప్రాంతాలలో 48 బృందాలను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని,మండలంలో ఉదయం ఒక గ్రామం, సాయంత్రం ఒక గ్రామం చొప్పున రోజుకు 2 గ్రామసభలు నిర్వహించి ప్రత్యేకంగా గ్యారంటీలకు కౌంటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, ఇతర సమస్యల కు సంబంధించి దర ఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలనలో దర ఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలి పారు. ఒకవేళ ఏదైనా కారణం చేత గ్రామసభ, వార్డు సభ నిర్వహించిన రోజు దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు జనవరి ఆరో తేదీ వరకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారికి వారి దరఖాస్తులను సమర్పించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వార్డు సభ నిర్వహణ తీరును, ఆయా





కౌంటర్లను, వార్డు సభకు హాజరైన ప్రజల దర ఖాస్తులను, ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్ నగర్ ఆర్డిఓ అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మెడికల్ అధికారి డాక్టర్ రఫీ, స్థానిక వార్డు కౌన్సిలర్ షబ్బీర్,ఉన్నారు

ఆరు గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ

హన్వాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల దరఖాస్తులను మండలంలో ఆరు గ్రామాల్లో మొదటి రోజు స్వీకరించారు అభయ హస్తం ప్రజా పాలన గ్యారెంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు వెలువతాయి గురువారం మండలంలోని కొండపల్లి యారోన్ పల్లి గ్రామా లలో తాసిల్దార్ కిస్టే నాయక్ టీం బ్రాహ్మణపల్లి అద్దె కుంట తండా గ్రామాలలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్ దాచే క పల్లి గ్రామంలో ఎంపీ ఓ వెంకటరెడ్డిలుగా సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు మొదటి రోజు గ్రామాలలో దరఖాస్తులు ఇచ్చేందుకు ప్రజలు పోటీ పడ్డారు.దరఖాస్తు ఫారం తక్కువ వచ్చినందున కొంత ఇబ్బంది ఏర్పడిందని తహసీల్దార్ తెలిపారు. పల్లిలో 169 దాచకపల్లిలో 165 వెంకటమ్మ కుంట తాండ 91 రామనపల్లి 111 యారోనిపల్లి 95 అద్దె కుంట తండా 92 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

రాజాపూర్ : మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి మండల అధికారులు తహసిల్దార్ ఎస్. విద్యాసాగర్ రెడ్డి, రాజాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి, గ్రామ అధికారి ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి ఎస్. విద్యాసాగర్ రెడ్డి హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం వెళ్లి పర్యవేక్షిస్తున్న సందర్భంగా రాజపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోస్గి మల్లేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.సత్యనారాయణ గౌడ్ గారు పి.యాదయ్య, చుక్క నరసింహులు, శంకరయ్య, మండల యువ నాయకులు కల్లపల్లి వార్డు సభ్యులు దన్ రాజ్, చేన్నవెల్లి రమేష్, దొండ్లపల్లి నరసింహ, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎం. ఆంజనేయులు, కే.రాధాకృష్ణ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను పరిశీలన

బాలానగర్ : ప్రభుత్వం నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు చేరవేసేందుకు నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని మహబూబ్నగర్ జిల్లా స్పెషల్ అధికారి డీకే శ్రీదేవి పరిశీలించారు గురువారం ఆమె మహబూబ్ నగర్ జిల్లా, బాలానగర్ మండలం, పెద్ద రేవల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు. దరఖాస్తులను పరిశీలించి మహిళలతో ముఖాముఖి చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 పథకాలను ప్రతి ఒక్కరికి చేరే విధంగా అధికారులు పంపిణీ చేస్తారని ఆయన అన్నారు ఎవరు నిరుత్సాహ పడవద్దని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, బాలానగర్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ దేవేందర్ ,స్థానిక సర్పంచ్ నర్మద,బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్. మాజీ అధ్యక్షులు ఆది రమణారెడ్డి .సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



అభయ హస్తం 6 గ్యారంటీలు

నవతెలగాణ- జడ్చర్ల

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కార్యక్రమం అభయ హస్తం 6 గ్యారంటీలు. జడ్చర్ల మండలం మాచారం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రవి నాయక్ , అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు హజరై లబ్ధిదారుల నుంచి 6 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్, కిష్టారం గోపాల్ రెడ్డి, ఖానాపూర్ శ్రీకాంత్ రెడ్డి, బొక్క రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



IN THE COURT OF PRL JUNIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR
O.S.No. 143 of 2015

Between:
K.Ashanna ...Plaintiff
And
P.Srinivas & Others ...Defendants

To,
Mohammed Sultan Pashan s/o Mohammed Shamshuddin,aged: 54 years,Occ:Business,R/o:H.No 1-10-65/5/F/1,Shashab Gutta, Mahabubnagar Town & District.

Take notice that the above named plaintiff filed suit seeking Specific Performance of Agreement dated 10-05-2010 against you.The case is posted to **09-01-2024** for your appearance.you are here by directed to appear in person or throgh advocate on **09-01-2024** at 10-30 am before the above Hon'ble court Otherwise the matter will be decided as exparte in your absence.

//By order the Court//
Sd/-
C.Rajender Kumar
Advocate
Office Door No.2-8-36,
Marker road
Mahabubnagar-509001
Telangana state



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని..

ఎమ్మెల్యేకు వినతి : ఎస్ఎఫ్ఐ

వనపర్తి : రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ వనపర్తి నియోజక వర్గ శాసనసభ్యులు మేఘారెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం అందజేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపో వడంతో విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలోనూ వనపర్తి నియోజక వర్గంలో విద్యార్థుల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 7,792 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉంచడంతో విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేసి విద్యారంగా అభివృద్ధికి కృషి చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అంతకుముందు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఎస్ఎఫ్ఐ బృందం పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యుగేందర్, మల్లేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కార్యక్రమాల్లో పాల్పంచుకోవాలి

- ఆలయ కార్యనిర్వహణ అధికారి పురేందర్ కుమార్



అలంపూర్ : ఆలయాల్లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాలక మండలి సభ్యులు పాల్పంచుకోవాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ అన్నారు. గురువారం ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య అధ్యక్షతన పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన క్యాలండర్, మహా శివరాత్రి, వసంత పంచమికి సంబంధించిన కరపత్రాల పై చర్చించారు. విశేష రోజులలో ఆలయాలలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముందస్తుగా సంబంధిత ఆలయ అర్చకులు కమిటీకి సమాచారం ఇవ్వాలని సభ్యులు కోరారు. ఆలయ సిబ్బంది రిజిష్టర్ లలో రెగ్యూలర్ గా సంతకాలం పెట్టడం లేదని, విధినిర్వాహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 50 కుంకుమార్చనలను భక్తులకు మరింత చేరువచేయాలన్నారు. ప్రసాదాలు. భోజనాల నాణ్యత పై చర్చించారు. ఆలయ పాలకమండలి సమావేశం లోని తీర్మానాలను అమ లు చేయాలన్నారు. పాలక మండలి సమావేశంలో పాలకమండలి సభ్యులే మాట్లాడాలని వారి బంధుమిత్రులు సమావేశంలోకి రావడం సలహాలు ఇవ్వడం వంటివి చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ. పురెందర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య, ముఖ్య అర్చకులు, ఎక్స్ అఫిషియో సభ్యులు డి. ఆనంద్ శర్మ, ధర్మకర్తలు చంద్రకళ, వెంకట నారాయణ రెడ్డి, కే. వేంకటేశ్వర రెడ్డి, సత్యన్న, కేశన్న, అదివప్ప, రమేష్ బాబు, సురేఖ, సి. వెంకటేశ్వర్లు, అంపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ఆత్మకూర్ : ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు .ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు తులసిరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బలహీన వర్గాల వారి పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మొగిలి గంగాధర్ గౌడ్, యువజన నాయకులు తులసిరాజు ,మండల అధ్యక్షుడు పరమేష్,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ మండలాధ్యక్షుడు రహమతుల్లా,నాయకులు రవీందర్, నాగేష్ ,బుచ్చన్న, బాలకృష్ణారెడ్డి ,వెంకట నరసింహారావు, టాంకి ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు. అమరచింతలో అమరచింత పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,నాయకులు విష్ణు, ప్రకాష్ ,తిరుమలేష్ ,లక్ష్మి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి : మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 139



వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పగడాల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది.. దేశాన్ని నిర్మించింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజా పాలనగా ఉండే విధంగా పరిపాలన కొనసాగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల పథకాలను అమలు చేసే డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం జరుగుతుందన్నారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక మంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిదంబ రెడ్డి, గజ్జ ఈదన్న యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పుల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ దగడపల్లి ఉపసర్పంచ్ గంగాధర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీఉప సర్పంచులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ అవిశ్వాసంపై స్టే

ఆత్మకూర్ : ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడుపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. కోర్టు పిటిషన్ నెంబర్ 34 726 / 2023, పిటిషనర్ ఎన్.బి. శ్రీనివాసులు తండ్రి లేట్ దక్షిణామూర్తి, కౌన్సిల్ పిటిషనర్ పూజారి శ్రీ లేఖ ఉన్నారు. ఇట్టి కోర్టు ఆర్డర్ సారంశం ప్రకారం ఆత్మకురు మండల పరిషత్ అధ్యక్షుడుపై ఎంపిటిసి సభ్యులు జిల్లా ఉన్నతాధికారులకు అవిశ్వాసం పై ఫిర్యాదు చేయడం జరిగింది, అందుకుగాను జిల్లా అధికారులు సంబదిత అధికారులకు, అధ్యక్షు లకు నోటీసులు జారీ చేయడంతో అధ్యక్షులు శ్రీనివాసులు హైకోర్టును ఆశ్రయించారు, ఇచ్చిన నోటీసులు పంచాయతీరాజ్ చట్ట ప్రకారంగా నోటీసుల జారీ సరైన క్రమం లేదని, తేదీలలో తేడా ఉన్నదని పలు విషయాలు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లడంతో న్యాయస్థానం స్టే విధించింది. అవిశ్వాస తీర్మానం నేడు కొనసాగే అవకాశం ఉండేది. హైకోర్టు స్టే విధించడంతో అవిశ్వాస తీర్మానం ప్రస్తుతం రద్దయినది.

ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్

వనపర్తి : ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం నుండి జిల్లాలో ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. పెబ్బేరు మండలం పెంచికల్ పాడు, బూడిదపాడు గ్రామాలను సందర్శించిన అదనపు కలెక్టర్ అక్కడ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ప్రజలకు తాగు నీరు, కుర్చీలు తదితర ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. అభయ హస్తం గ్యారంటీల ప్రింటెడ్ ప్రోఫార్మా లేకుంటే జిరాక్స్ ఫారాలను సైతం స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ఆన్లైన్లో సైతం ఫారాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని ప్రింట్ తీసుకోవచ్చు అన్నారు. జనవరి, 6వ తేదీ వరకు గడువు ఉన్నందున అర్హులైన లబ్ధిదారులు అందరూ దరఖాస్తు చేసుకునే విధంగా గ్రామంలో రోజు టామ్ టామ్ చేయించాలని పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు. పెంచికలపాడు, బూడిదపాడు గ్రామాల్లో ప్రజాపాలన ఏర్పాట్లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత వచ్చిన మొత్తం దరఖాస్తు వివరాలు స్ప్రెడ్ షీట్ లో నింపి పంపాలని అధికారులకు సూచించారు. పెబ్బేరు తహశీల్దార్ లక్ష్మి ఆర్. డబ్ల్యు ఎస్. ఈ మేఘారెడ్డి, ఇతర అధికారులు అదనపు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందిస్తాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తి

ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఆరు గ్యారంటీలు అందించడం జరుగుతుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీ, ప్రతి మున్సిపాలిటీలలో నిర్వహిస్తుండగా మొదటి రోజైన గురువారం వనపర్తి పట్టణంలోని 14వ వార్డు బ్రహ్మంగారి దేవాలయం, పెద్దమందడి మండలంలోని పామిరెడ్డి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 48 గంటల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశం నిర్వహించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ కింద రూ.5 లక్షల పరిమితిని రూ. 10 లక్షలకు పెంచటం జరిగిందన్నారు. మిగిలిన హామీలను నెరవేర్చడానికి గురువారం నుంచి జనవరి, 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులను లబ్ధిదారుల నుంచి స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ గ్యారంటీలు పొందటానికి లబ్ధిదారులు ఏ కార్యాలయానికి వెళ్లవలసిన అవసరం లేదని, ఏ నాయకుని దగ్గర పైరవీ అవసరం లేదని, అధికారులే ప్రజల వద్దకు వచ్చి కౌంటర్లు తెరచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు లేని వారు ఆందోళన పడవలసిన అవసరం లేదని, ఒక తెల్ల కాగితం పై రాసి కొత్త తెల్ల రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అర్హులైన ప్రతి లబ్దిదారునికి లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ.500 రూపాయలకే సిలిండర్, రైతు భరోసా పథకం కింద రైతులకు సంవత్సరానికి రూ.15000 లు, వ్యవసాయ కూలీలకు ఏటా 12000లు ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం, అమర వీరులు, ఉద్యమకారులకు 250 చ. గజాల ఇంటి స్థలం, గృహ జ్యోతి పథకం కింద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, చేయూత పథకం కింద వృద్ధులకు 57 సంవత్సరాల వయస్సు దాటిన వారికి రూ . 4000/- లు, దివ్యాంగుల పింఛను పొందే సౌకర్యం వంటి అభయ హస్తం గ్యారంటీలను ఒకే దరఖాస్తు ద్వారా చేసుకోవచ్చని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలను అందించడం జరుగుతుందనీ, ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ప్రజాపాలన గోడ పత్రికను ఆవిష్కరించారు. నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు పాలకుల్లా కాకుండా సేవకుల్లా పని చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. పామిరెడ్డి పల్లిలో పారిశుధ్య కార్మికులు శాసన సభ్యుడిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం డిసెంబర్, 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం కింద అభయ హస్తం గ్యారంటీ దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 31, జనవరి, 1న ప్రభుత్వ సెలవు దినాల్లో తప్ప మిగిలిన రోజుల్లో షిఫ్ట్ వారీగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగు తుందన్నారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డులు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు జత చేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు ఇవ్వాలని సూచి ంచారు. దరఖాస్తు ఫారంలో అవసరమైన గ్యారంటీలను టిక్ చేసి దరఖాస్తు పూరించి ఇవ్వాలన్నారు. ఇచ్చిన దరఖా స్తుకు అధికారుల నుంచి అక్కడే రశీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం కాగానే స్థానిక మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపి ంచారు. ప్రజాపాలన కార్యక్రమంలో డీ.ఎఫ్. ఓ నవీన్ రెడ్డి, పీ.డీ. డీ.ఆర్.డీ. ఓ నర్సింహులు, మున్సిపల్



మదనాపురంలో..

కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, 14వ వార్డు సభ్యులు పీ. బ్రహ్మాచారి, 10 వ వార్డు మెంబర్ సుజాత, పామి రెడ్డి పల్లి లో పెద్దమందడి ఎంపీపీ టి. రఘుప్రసాద్, సర్పంచ్ పీ. సిద్ధయ్య, ఎంపీటీసీ ఇందిరమ్మ, ప్రజాప్రతినిధులు, అధికా రులు, ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ లబ్ధి చేకూరాలి : ఎమ్మెల్యే

పెద్దమందడి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో నిరుపేదలందరికీ లబ్ధి చేకూరే విధంగా అధికారులు దరఖాస్తుల స్వీకరణ చేపట్టాలని ఎక్కడ ఎవరూ కూడా ఇబ్బందులకు గురికాకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి లో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో నిరుపేదలు ప్రభుత్వ పథకాల అమలుకు నోచుకోలేదని కేవలం పైరవీలు, కమిషన్ల ముసుగులో నిరుపేదలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని ఇందిరమ్మ పాలనలో ఇంటింటికీ



పెద్దమందడిలో..



వనపర్తిలో..

ప్రభుత్వ పథకాలు అందాలనే యోచనతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే ఈ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించే సమయంలో కేంద్రం వద్ద ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గాంగ్ వార్, స్థానిక సర్పంచ్ సిద్దయ్య, పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, ప్రజాపాలన ప్రత్యేక అధికారి రఘునాథరెడ్డి, ఎంపీటీసీ ఇందిరమ్మ,డిఆర్డిఓ నరసింహులు, చీకరుచెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ, ముందరి తండా సర్పంచ్ జయంతి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో అఫ్జలుద్దిన్, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడి వద్ద దరఖాస్తు స్వీకరణ..

పెద్దమందడి మండలంలోని వెలటూర్ గ్రామంలో ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజా పాలనా లో భాగంగా తన దరఖాస్తున ఇచ్చేందుకు ఇబ్బంది ఎదుర్కొంటున్న ఓ వికలాంగుడిని గమనించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తానే వికలాంగుడి దగ్గరికి వెళ్లి దరఖాస్తును స్వీకరించారు. గ్రామానికి చెందిన మైబు అనే వికలాంగుడు దరఖాస్తు అందించేందుకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సన్నివేశాన్ని చూసిన ఆయన తానే నేరుగా వికలాంగుడి దగ్గరికి వెళ్లి దరఖాస్తును స్వీకరించారు తనకు మూడు చక్రాల వాహనంతో పాటు ఉండేందుకు ఇంటిని మంజూరు చేయాల్సిందిగా ఆ యువకుడు కోరడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మొదటి ప్రయారిటీ కింద తనకు మూడు చక్రాల వాహనంతో పాటు ఇంటిని సైతం మంజూరుచేస్తారని హామీ ఇచ్చారు. ఇంతకుముందు పామిరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉర్సు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కారిక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, సాయిచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

పెబ్బేరు : ఆదివాసి చెంచుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, ప్రభుత్వపరంగా ఆదివాసీలకు రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలను మొదటి ప్రాతిపదికన పెబ్బేరు మండలం కేంద్రంలోని ఆదివాసీలకు అందేలా కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు పట్టణంలోని ఆదివాసీ చెంచు కుటుంబాలకు భరోసా కల్పించారు.గురువారం ప్రజాపాలన కార్యక్రమ ప్రారంభోత్సవానికి పెబ్బేరు పట్టణానికి వచ్చిన ఆయన ఆదివాసి చెంచు కాలనీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల మధ్యన కూర్చుని వారి సమస్యలను అడి గి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి చెంచులను ఐటీడీఏ జనాభా లిస్టులో చేర్పించాలని ఎమ్మెల్యేని కోరారు. ఆదివాసి చెంచులకు రావలసిన ప్రభుత్వ సహాయ సహకారాలు అందడం లేదని పలుమార్లు నాగర్కర్నూల్ జిల్లాలోని మన్న నూర్ కార్యాలయంలో అర్జీ పెట్టుకున్న వారు ఇప్పటివరకు స్పందించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ తో మాట్లాడారు వీలైనంత త్వరగా పెబ్బేరు మండల కేంద్రంలోని ఆదివాసి చెంచుల సమస్యను పరిష్కరించాలని వారికి సూచించారు. అనంతరం చెంచుల సౌకర్యార్థం కాలనీలో నిర్మించిన కామన్‌హాల్ వినియో గంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే కామన్ హాల్‌ను సందర్శించి పరిశీ లిం చారు. త్వరగా కామ న్హాలను సైతం అందు బాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు మహానంది, లక్ష్మయ్య మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల ప్రెసిడెంట్ విజయ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు అశ్వినిసత్యం, వెంకట రా ములు, ఎల్ల స్వామి, మండల నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేం దర్‌గౌడ్, వెంకటేష్ సాగర్ పాల్గొన్నారు.

'ప్రజాపాలన'ను సద్వినియోగం చేసుకోవాలి..

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్ తెలిపారు. మదనాపురం మండలంలోని గోవిందహళ్లి గ్రామంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం నాడు సర్వే నిర్వహణను ప్రారంభించారు. ఇందులో బాగంగా గ్రామస్తుల నుండి పలు అంశాలపై వివరణను తీసుకున్నారు.అభయ హస్తం కింద మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రైతు బరోసా, చేయూత వంటి పథకాలకు సంబంధించి అధికారులు నమోదు ప్రక్రియను కొనసాగిస్తారని సూచించారు.ప్రజలందరూ దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత జిరాక్స్ కాపీలను అధికారులకు సమర్పించి ప్రజా పాలనను జయప్రదంగా చేయాలని వెల్లడించారు.కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, తహసీల్దార్ అబ్రహాం లింకన్,సర్పంచ్ శ్రీనివా సులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ..

మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలనను ప్రత్యేక అధికారి మల్లికార్జున్ ప్రారంభించారు. అభయ హస్తం ద్వారా ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి పలు పథకాల వివరాలపై వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఏఈ నరేష్, సర్పంచ్ అరుణారమేష్, పంచాయితీ కార్యదర్శి రవి కుమార్, ఏఎన్ఎం శ్రీదేవి, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రైతులపై లాఠీచార్జ్ చేసిన అధికారులను సస్పెండ్ చేయాలి

- ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ

మరికల్ : మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో శాంతియుతంగా నిరసన చేస్తున్న బాధిత గ్రామాల రైతులు, మహిళలపై లాఠీచార్జ్ చేసి ఖాసీం సాబ్ మరణానికి కారకులైన నారాయణ పేట డీ.ఎస్.పీ సత్యనారాయణ, మరికల్ సీ.ఐ రాజేందర్, మరికల్ ఎస్.ఐ హరిప్రసాద్ రెడ్డి లను వెంటనే సస్పెండ్ చేయాలని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రైతులను, పోరాట కమిటీ ప్రతినిధులను అక్రమంగా అదుపులోకి తీసుకుని రోజుల తరబడి భౌతిక మానసిక హింసలకు పాల్పడిన మరికల్ సీ.ఐ రాజేందర్, మరికల్ ఎస్.ఐ హరిప్రసాద్ రెడ్డి లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని, 79 మంది రైతులు, పోరాట కమిటీ ప్రతినిధులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. ఇథనాల్ కంపెనీ యజమాన్యం పోలీస్ అధికారులతో కుమ్మక్కై ఇథనాల్ వ్యతిరేక పోరాటాన్ని అణిచివేయడానికి కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగా అక్టోబర్ 21న కంపెనీ ఎదురుగా ఎక్లాస్పూర్ గేటు దగ్గర 16 గంటలపాటు శాంతియుత నిరసన చేపట్టిన బాధిత గ్రామాల రైతులపై లాఠీచార్జ్ చేశారని అన్నారు. శాంతియుత నిరసనలో పాల్గొన్న వారందరినీ టార్గెట్ చేసి మరీ కొట్టారని, ఉద్యమంలో పాల్గొన్న క్రియాశీల కార్యకర్తలపై థర్డ్ డిగ్రీని కూడా ప్రయోగించారన్నారు. పోలీసుల అకృత్యాలకు భయపడిన చిత్తనూరు,ఎక్లాస్పూర్, జిన్నారం గ్రామ ప్రజలు తమ రోజువారి వ్యవసాయ పనులు ఏవీ చేసుకోకుండా కొండలు, గుట్టలలో తలదాచుకున్నారు. బాధిత గ్రామాల రైతులు,ప్రజలపై పాశవిక లాఠీఛార్జ్ కు పాల్పడిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు ప్రజలు మక్తల్ నారాయణపేట, దేవర్కద్ర , ఎమ్మెల్యేలను కలిసి విన్నవించడం జరిగింది. ఇప్పటికైన లాఠీచార్జ్ కు కారకులైన పోలీసు అధికారుల పై చర్యలు తీసుకోవాలని, ఖాసీం సాబ్ మరణానికి కారకులైన పోలీసులపై కేసులు నమోదు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని, చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోరాట కమిటీ ప్రతినిధులు,డి.చంద్రశేఖర్,%ఖచ్రీరా% ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండారి లక్ష్మయ్య, కేఎన్‌పీఎస్ ఆల్ ఇండియా



కన్వీనర్ఎస్.యం ఖలీల్, టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.పి యాదగిరి, జిల్లా కార్యదర్శి,యం.వెంకట్రాములు, జిల్లా కన్వీనర్ మురళి,చిత్తనూరు యువక మండలి శ్రీదేవి, చైతన్య మహిళా సంఘంబిసమొళ్ళ నాగరాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామచంద్రయ్య, ఎగ్లాస్పూర్ రైతు మండలి కే మహాదేవ్, కేఎన్‌పీఎస్ నాయకులు,కన్మనూర్ బి.కృష్ణ, కేఎన్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి.ఎస్.లక్ష్మయ్య, కేఎన్‌పీఎస్ జిల్లా కన్వీనర్ఎర్ర మోహనకృష్ణ కేఎన్‌పీఎస్ నాయకులు, బండారి మల్లేష్, ఎక్లాస్పూర్, ఇర్ఫన్ పటేల్,చిత్తనూరు యు.మధు,ఎక్లాస్పూర్. వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసుకోవాలి

• జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు



నవతెలంగాణ కందనూలు

2023 శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఈనెల 29 ఉదయం 10:30 గంటల లోగా ఎన్నికల సందర్భంగా వారు చేసిన ఖర్చుల వివరాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించి, ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో అకౌంట్స్ తుది నిర్ధారణ చేసుకోవాలని శాసనసభ ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ నోడల్ అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలు, అకౌంట్లు సమర్పించని అభ్యర్థులు 6 సంవత్సరాల వరకు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించబడతారని, అందువల్ల జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అన్ని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తప్పనిసరిగా వారివారి ఖర్చుల వివరాలను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు. ఈ నెల 29 న నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు బేరా రామ్ చౌదరి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసి ఎన్నికల సంఘానికి సమర్పిస్తారని, ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

గర్భిణీలు ఆరోగ్య సూచనలు తప్పనిసరి పాటించాలి

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్



నవ తెలంగాణ - కందనూలు

జిల్లాలోని ప్రతి బాలింత ఆరోగ్య అమలు తీరుపై రాష్ట్ర పర్యవేక్షణ బృందం పది రోజులపాటు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్ తెలిపారు.బిజినపల్లి మండల పరిధిలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నాడుమండల ఆరోగ్య కార్యకర్తలకు రాష్ట్ర బృందం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ప్రతి గర్భిణీ తప్పనిసరిగా ఆసుపత్రిలోనే ప్రసవించాలని,ప్రసవించిన 18 నెలలపాటు సంబంధిత మహిళ ఆరోగ్య కార్యకర్త, ఆశకార్యకర్త తరచుగా ఆమెను ఇంటివద్ద బాలింత సందర్శనలు చేస్తూ ఆరోగ్య సూచనలు చేయాలని సూచించారు.గర్భవతుల్లో ప్రసవాలు సాధారణమా, సిజేరియన్ లవిషయాలు అడిగితెలుసుకున్నారు.ఒక గర్భవతి ఎన్నిసార్లు ఆరోగ్య పరీక్షలు ఎవరీవద్ద చేయించుకున్నారని విషయాన్ని సేకరించారు. గర్భస్థ సమయంలో బాలింత సమయంలో రక్తహీనత తీరును ఏ విధంగా ఉన్నాయి వాటి నివారణ తీసుకోవలసిన చర్యలపై వివరాలు సేకరించారు.గర్భవతుల అధిక రక్తపోటు ఎంత మేరకు వస్తుందని విషయాన్ని వివరాలు రాష్ట్ర బృందం తీసుకున్నారు. కేవలం గర్భస్థ సమయంలోనే కొంతమందికి మధుమేహ వ్యాధి ఉందని మధుమేహ రోగుల వివరాలు,వారిలో ప్రసవ తీరును పరిశీలించారు.ప్రసవించిన వారిలోరక్తస్రావము ఏ మేరకు ఉంది,అందులో మరణాలు సంభవించాయన్న తీరును పరిశీలించి పలు ఆరోగ్య సూచనలు సలహాలు చేశారు.ఆరోగ్య సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హార్మోన్ రాష్ట్ర టీం సభ్యులు డాక్టర్ సంధ్య, విజయ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ కృష్ణ,డాక్టర్ మాధురి, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కే.నిరంజన్,రాజేష్,డి.పి.ఓ రెనాయ్య, ఆరోగ్య సూపర్వైజర్ సుజాత, మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తూడుకుర్తి అభివృద్ధి కి కృషి

-ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి



నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగము చేసుకోవాలని ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో భాగంగా యంపీడీఓ కె. కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతువేదికపై సమావేశంలో ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలలో లబ్ధి చేకూరేందుకు పేద ప్రజలు ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరడం సబబేనని బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. గ్రామంలో నెలకొన్న ధరణీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. 33/11కెవి విద్యుత్ తీగలను ఇళ్లపైనుంచి తొలగించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీటీసీ రాజు, సర్పంచ్ నిర్మలమ్మ, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అళివేళ వెంకటయ్య, జి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం

ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఆరు గ్యారంటీలు అందించడం జరుగుతుందనీ శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్, 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీ, ప్రతి మున్సిపాలిటీలలో నిర్వహిస్తుండగా మొదటి రోజైన గురువారం ఉదయం నాగర్ కర్నూల్ పట్టణంలోని 21 వ వార్డు న్యూ టీచర్స్ కాలనీ, నాగర్ కర్నూల్ మండలంలోని తూడుకుర్తి శ్రీపురం గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ప్రజాపాలన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఆర్డీఓ రామ్ రెడ్డి, నాగర్ కర్నూల్ తహసిల్దార్ చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ యాదయ్య, 21 వ వార్డు కౌన్సిలర్ గీతా రాణి హరిహరన్ రెడ్డి, తూడుకుర్తి సర్పంచ్ నిర్మలమ్మ ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, శ్రీపురం సర్పంచ్ మైనిగాని నిరంజన్, వార్డు సభ్యులు గంధం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



చెంచు పెంటలలో తాగునీరు సమస్య లేకుండా కృషి చేస్తాం



అచ్చంపేట : అటవీ ప్రాంతంలో చెంచు పెంటలలో నివాసముంటున్న చెంచు కుటుంబాలకు తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తామని ఆర్. డబ్ల్యు. ఎస్. డి ఈ హేమలత తెలిపారు. ఏజెన్సీలో సోలార్ తో నడిచే మోటార్లను గురువారం పరిశీలించారు. అప్పాపూర్ పెంట, అగర్ల పెంట , బౌరాపూర్ పెంట,పుల్లయ్యపల్లి పెంట, మల్లాపూర్ పెంట, ఇలా 20 వరకు చెంచుపెంటలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సోలార్ పంపుసెట్ల పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఏదైనా సాంకేతిక కారణాలవల్ల సమస్య వస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నూతనంగా కొన్ని హబిటేషన్ లు గుర్తించాము ప్రణాళిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి అక్కడ కూడా తాగు నీరు సౌకర్యం కల్పిస్తామన్నారు.

మహాలక్ష్మిలతో బస్టాండులు కళ కళ

•బస్సులలో అడుగు స్థలం దొరకని దుస్థితి



నవతెలంగాణ- అచ్చంపేట

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించింది. దీంతో ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లు మహిళలతో మహిళలతో కళకళలాడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బస్సులలో ప్రయాణికులు స్థాయికి మించి ప్రయాణం చేస్తున్నారు. దూర ప్రయాణం చేసే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులలో అడుగు స్థలం జాగలేక నిలబడటానికి కూడా సాధ్యం కాని పరిస్థితిలో రద్దీగా ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణికులకు సరిది చెప్పడానికి కండక్టర్ , డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉచిత బస్సు సౌకర్యాలు మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారు. నిన్న మొన్న వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో పుణ్యక్షేత్రాలకు రద్దు తీవ్రంగా పెరిగింది. శ్రీశైలం వెళ్లే బస్సులు కెపాసిటీకి మించి ప్రయాణికులతో వెళుతున్నాయి. సరిపోను బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నని ఆఫీస్ అధికారులు తెలుపుతున్నారు. ప్రయాణికులు ఇబ్బందులను అవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నూతన బస్సుల సౌకర్యం పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. గురువారం నాగర్ కర్నూల్ ,అచ్చంపేట ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ కిక్కిరించిపోయాయి. ప్రయాణికుల రద్దీన్ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొత్త బస్సులు కొనుగోలు చేయాలని డిపోలకు పసుల సంఖ్య పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.



ప్రజా పాలనలో ప్రజలందరికీ మేలు


ఉప్పునుంతల

నవతెలంగాణ - ఉప్పునుంతల

తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని వెల్టూర్ గ్రామ సర్పంచ్ రెడ్డి రెడ్డి సుగుణమ్మ అన్నారు. గురువారం ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ ల అమలుపై దరఖాస్తుల స్వీకరణ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషకరమని వారు అన్నారు. ప్రజలు ప్రజా పాలనలో అధికారులు సమన్వయంతో ప్రజలకు చేరువగా సంక్షేమ పథకాలు అందేలా చూడడం గొప్ప కార్యక్రమం మని అన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లుగా సామాన్యులకు కనీసం ఇండ్లు రేషన్ కార్డు కొత్త ఫించన్ ఇయ్యలేని దౌర్భాగ్య పరిస్థితి గత ప్రభుత్వ పాలనలో ఉందని గుర్తు చేశారు.తెలంగాణ ఇచ్చిన పార్టీగా తల్లి సోనియమ్మ రుణం తీసుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ద్వారనే పేదలకు న్యాయం జరుగుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. ఖచ్చితంగా ప్రజా పాలనలో ప్రజలకు ప్రతిఒక్కరికీ సంక్షేమ అభివృద్ధి జరగడమే లక్ష్యంగా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలన ముందుకు పోతుందని వారు అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు మంచి స్పందన లభిస్తోందని ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో దరఖాస్తులు పెట్టుకొని ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రంగారెడ్డి, ఎంపీ ఓ నారాయణ, పంచాయితీ సెక్రటరీలు ఉమాశంకర్, శశాంక్ రెడ్డి వెంకటేష్ మరియు పలు శాఖల అధికారులు, గ్రామ ముఖ్య నాయకులు. లింగామయ్యా, గుద్దటి బాలరాజు, దేవేందర్, మల్లయ్య, శ్రీశైలం, జనార్ధన్, వెంకటయ్య సైదులు శ్రీను కృష్ణ, రాజు, యువకులు పాల్గొన్నారు.

తాడూర్ : గ్యారంటీల దరఖాస్తులు చేసుకోవాలని జెడ్పి సీఈవో ఉష అన్నారు. తాడూరు మండల కేంద్రం మరియు ఇంద్రకల్ గ్రామంలో లబ్ధిదారులు ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గంగ మోహన్ , డిపి ఆర్వో రామ్మోహన్ రావు తాసిల్దార్ ప్రమీల ఎంపీడీవో గంగ మోహన్ డిప్యూటీ తాసిల్దార్ అబ్దుల్ అలీ, రోహిణి ,గోవర్ధన్ రెడ్డి ,ఎంపీటీసీ చందా రేణుక ,మల్లయ్య ,సర్పంచ్ రమణ రెవెన్యూ సిబ్బంది సిబ్బంది ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం కేంద్రంలో గల చౌటబెట్ల గ్రామంలో మంత్రి జూపల్లి ఆదేశానుసారం ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభలో పాల్గొన్న మంత్రి జూపల్లి ప్రధాన అనుచరుడు వంగ రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి పైరవీకారులకు ఆస్కారం లేకుండా గ్రామ సభలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు. నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీల అమలుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంతో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పాలన చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీ గ్లామర్ కోసం ఇప్పటికే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రణాళికల రూపొందించింది అన్నారు. ఆరోగ్యారంటీల అమలతో రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

తాడూర్ : ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీలను దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో గంగ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు తాడూరు మండల ఎట్టిదర్ పల్లి ఐతోలు గ్రామాలలో ప్రజాపాలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం నేటి నుంచి జనవరి 6 వరకు కొనసాగుతున్నట్లు తెలిపారు.

కోడేరు : ఎత్తం గ్రామాలలో గురువారం ప్రభుత్వం అందజేయనున్న ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బాలచందర్ సుజన్ మాట్లాడుతూ ప్రజలు తీసుకున్న దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపి అధికారులకు ఏర్పాటుచేసిన కౌంటర్ ల దగ్గర ఇవ్వాలన్నారు. దరఖాస్తుల కొరకు నేటి నుండి జనవరి 6వ తారీఖు వరకు దరఖాస్తు ఫారాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 6 గ్యారంటీలకు సంబంధించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో వివిధ గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిమ్మాజిపేట గుమ్మకొండ గొరిట చేగుంట గ్రామాలలో ఉన్న గ్రామ పంచాయతీల దగ్గర ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. మొదటి రోజు 789 దరఖాస్తులు రాగా ఇందులో మహాలక్ష్మి దరఖాస్తులు 733, గృహలక్ష్మికి 692, చేయూత 167, రైతు భరోసా 524, గ్రీవెన్స్ 212, దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో కరుణాశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ ఎంపిటిసి లిలావతి తాసిల్దార్ జె కే మోహన్ ఎంఈఓ శ్రీనివాసులు వ్యవసాయ అధికారి కమల్ కుమార్ ఎంపీఓ బ్రహ్మచారి తదితరులు ఉన్నారు.


తిమ్మాజీపేటలో..


పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య దయమని, ఈ ఆరు గ్యారెంటీలే ప్రజలకు శ్రీరామ రక్ష అని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మరికల్, పెద్దకార్పాముల, పెదకొత్తపల్లి ,కల్వకోల్ గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్ర యాదవులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ వైస్ ప్రెసిడెంట్ మెరుగు రాజు సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, ఎంపిడిఓ కృష్ణయ్య, సర్పంచులు ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్వల, కృష్ణవేణి, ఉప సర్పంచ్ మల్లయ్య, ఎంపీటీసీలు శశికళ శివశంకర్, ఆంజనేయులు, రవికుమార్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, వార్డు సభ్యులు గడ్డికోకుల ఎల్లయ్య ,శ్రీనివాస్ రెడ్డి మహేశ్వర ఆచారి, గ్రామ కార్యదర్శులు నాగశేషి ,లక్ష్మయ్య పాల్గొన్నారు.

తెలకపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన 6 గ్యారంటీల పథకాలను బాధ్యతాయుతంగా అధికారులు సిబ్బంది ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించాలని నాగర్ కర్నూలు జిల్లా డిఆర్డిఓ నర్సింగరావు అన్నారు. గురువారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గురువారం మండల కేంద్రంలోని తెలకపల్లి గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని వారు పరిశీలించారు. గురువారం తెలకపల్లి లో487, పెద్దపల్లిలో284 దరఖాస్తులు చేసుకోగా మొత్తం దరఖాస్తులు751 వచ్చినట్లు ఎంపీడీవో జె భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ తో పాటు, ఎంపీ ఓ వెంకట్ గ్రామ సర్పంచ్ సురేఖ బాల గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఉపసర్పంచ్ ఎం బాల గౌడ్, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు

కొల్లాపూర్ రూరల్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్సైజ్ శాఖ ప్రొహిబిషన్ అర్కియాలాజీ టూరిజం శాక మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆదేశానుసారంతో నేడు కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం లో ముఖ్యఅతిదులుగా కొల్లాపూర్ మండల ఎంపీపీ సభవత్ బోజ్యా నాయక్ కొల్లాపూర్ మండల ఎంపి డివో చెన్నమ్మ గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ కార్య కమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల ఎంపీపీ బోజ్యానాయక్, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలి



అచ్చంపేట : ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలనీ, వైద్య సిబ్బంది ప్రసవ ప్రణాళిక తయారు చేసుకోవాలనిజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ సూచించారు గురువారం అచ్చంపేట డివిజన్ పరిధిలోని వైద్య అధికారులు, పర్యవేక్షణా అధికారులు, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ లాల్ మాట్లాడారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని కార్యక్రమాల అమలును విజయవంతం చేయాలన్నారు, గర్భిణీల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, హైరిస్కు గర్భవతులను తప్పనిసరిగా ప్రాంతీయ ఆసుపత్రులకు పంపించాలని , హైరిస్క్ గర్భవతులను కాన్పు తేదీకి పది రోజులు ముందుగా ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వంద శాతం కాన్పులు అయ్యే విధంగ పక్కగా ప్రణాళికా ప్రకారం ముందుకెళ్లాలన్నారు, ప్రైవేట్ ఆస్పత్రిలో కాన్పు జరిగితే, ఆ సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు చెంచులందరికి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విజయవంతం చేయలన్నారు.వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి బుదవారం, శని వారాలలో నిర్వహించే సేషన్ లలో డ్యూ లిస్ట్ ప్రకారం ప్రతి చిన్నారికి వాక్సిన్ అందించిన వెంటనే యూ విన్ పోర్టల్ లో నమొదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డి.ఎమ్.ఎచ్. ఓ. డా. తారసింగ్ ప్రోగ్రాం అధికారి డా. ప్రదీప్, సి.ఎచ్.ఓ . అశోక్ ప్రసాద్, ఓ.శ్రీనివాస్ వైద్య అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు జేజేలు

నవ తెలంగాణ- కందనూలు

ఏఐటీయూసీ సింగరేణి రాష్ట్ర గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలుపు సందర్భంగా నాగర్ కర్నూల్ ఏఐటీయూసీ జిల్లా సమితి అభినందించడం జరిగింది ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి బొగ్గుగనుల లో పనిచేస్తున్న కార్మిక వర్గం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూ సి కి మొత్తం 11 స్థానాల్లో ఉండగా ఏఐటీయూసీకి ఐదు స్థానాలతో పాటు భారీ మెజార్టీతో రాష్ట్ర గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ కి అవకాశం ఇచ్చిన సింగరేణి కార్మిక వర్గానికి సిపిఐ ఏఐటీయూసీగా జేజేలు తెలిపారు.ఎన్నో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో నడుస్తున్న కార్మికులను కూడా రానున్న భవిష్యత్తులో పర్మినెంట్ చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సింగరేణి కార్మికులు సాధించి పెట్టిన విజయాన్ని మిగతా తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులకు అండగా నిలబడుతుందని చెప్పేసి ఏఐటీయూసీ నాయకులు అన్నారు

గ్రామాలాభివృద్ధి కోసం కృషి చేద్దాం:ఎంపీపీ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పార్టీలకతీతంగా గ్రామాలాభివృద్ధి కోసం గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు కృషి చేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని మీటింగ్ హాల్లో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలక్షన్ల కోడ్ ఉన్నప్పుడు విద్యుత్ శాఖ అధికారి ప్రభుత్వ అధికారులకు లొంగిపోయి పలు ప్రాంతాలకు విద్యుత్ కోడ్ను ఉల్లంఘించి ఇచ్చారని యాపట్ల సర్పంచ్ రామేశ్వరరావు సభ దృష్టికి తెచ్చారు. దీనికి సమాధానం చెప్పలేక విద్యుత్ అధికారి బికాముఖం వేయగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కల్పించుకొని ఇలాంటి సంఘటనలు కాకుండా ఉండాలని ప్రజలకు అవసరమైన పోళ్లను ఇవ్వాలని హెచ్చరించారు. మరికల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు రిపేర్ చేయడం కోసం 14 లక్షలు మంజూరు చేయగా సర్పంచ్ నాతో నాణ్యత లోపంతో పనులు చేసి వృధా ఖర్చు చేశాడని భారీగా డబ్బులు తన్నుకున్నాడని, అలాగే పాఠశాల గేటును కూడా అమ్ముకున్నారని, ఇట్టి విషయాన్ని గ్రామస్తులు సోషల్ మీడియా ద్వారా తెలియపరచగా అధికారులు వచ్చి 15 రోజుల్లో పోటీ చేయాలని సూచించినట్లు సభ దృష్టికి మరియు ఎంఈఓ చంద్రుని దృష్టికి తీసుకువచ్చారు.కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ ఎంపీడీవో కృష్ణయ్య, సర్పంచులు ఆదేర్ల వెంకటేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ్ లాల్ నాయక్, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి ఆంజనేయులు రామచంద్రయ్య వెంకట స్వామి శశికళ శివశంకర్ మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

గెలుపు ఓటమినీ సమానంగా స్వీకరించాలి



నవతెలంగాణ -వంగూరు

గెలుపు ఓటమి లను సమానంగా స్వీకరించాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం వంగూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ శ్రేణులు ఎవరు కూడా అధైర్య పడకూడదని ఆయన సూచించారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 25 రోజులు గడుస్తున్నా కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వివరిస్తుందని ఆయన అన్నారు. 9వ తారీకు రైతుబంధు వేస్తాము మరియు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రగడ్బాలు పలికిన మాటలు నీటి మూటలు గాని మిగిలావని అన్నారు. ప్రజలను మోసపూరితమైన మాటలు చెప్పి గెలిచిన తర్వాత ప్రజలను గాలికి వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే నిర్లక్ష్యపు ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు వస్తాయని ఎవరు కూడా టిఆర్ఎస్ శ్రేణులు అధైర్య పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాజీ అధ్యక్షులు గణేష్ రావు సూర్య నాయక్ ఆనంద్ రెడ్డి నరసింహారెడ్డి జంగయ్య రాజు పర్వతాలు జీవన్ రవి యాదవ్ శ్రీకాంత్ రెడ్డి వెంకట్ స్వామి గణేష్ తదితరులు ఉన్నారు.

అనాథ పిల్లలకు దుస్తులందజేత

నవతెలంగాణ - కందనూలు

అనాథ పిల్లలకు దుస్తులను నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ చౌరస్తాలో ని జ్ఞానేశ్వర వాత్సల్య మందిరంలో అనాథ పిల్లలకు దుస్తులను చేగుంట గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి కూతురు ప్రియాంక జ్ఞాపకార్థం ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండ నాగేష్ గోసుల బాలయ్య ఉమాదేవి బంధుమిత్రులు ఆకారపు విశ్వనాథం ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జోగులాంబ గద్వాల
శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

బండ లాగుడు పోటీలు జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమలు

• జిల్లా ఎస్పీ రితిరాజ్



జోగులాంబ గద్వాల : మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) జాతర కు సంబంధించి బండ లాగుడు పోటీలు జరిగే ప్రదేశంలో మాత్రమే 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మిగతా జాతర ప్రదేశంలో, మల్దకల్ గ్రామం లో ఏలాంటి ఆంక్షలు లేవని, ప్రజలు యదావిధిగా తమ పనులు చేసుకోవచ్చు అని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరు కూడా బండ లాగుడు పోటీలు జరిగే ప్రదేశానికి వెళ్లకుండా, అక్కడ గుమికూడ కుండ పోలీస్ వారి సూచనలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని ప్రజలకు సూచించారు.

చలాన్‌ల చెల్లింపు పై రాయితీ :ఎస్సై

అలంపూర్ : వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్‌లను చెల్లించే వారికి రాయితీ కల్పిస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. గురువారం స్థానిక లేకరులతో ఎస్ఐ మాట్లాడుతూ టూ వీలర్, త్రీ వీలర్ వాహనాల పై ఉన్న చలానాలను చెల్లించేందుక 80 శాతం రాయితీ వర్తిస్తోందని, కార్లకు 60 శాతం రాయితీ ఇస్తున్నట్లు, ఆర్టీసీ బస్సుకు 90 శాతం రాయితీ పై చలానాలు చెల్లించేందుకు అవకాశం ఉందని తెలిపారు. రాయితీ ఫోను మిగతా మొత్తాన్ని ఒకేసారి చెల్లించాలని సూచించారు. వాహనానికి ఉండే విలువ కన్నా చెల్లించవలసిన రుసుం అధికంగా ఉన్న వాహనదారులకు ఈ రాయితీ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ రాయితీని డిసెంబర్ 26 నుంచి జనవరి 10 వరకు కల్పించిందని, వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారు లోక్ అదాలత్ ద్వారా ఈ నెల 30 వరకు పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని, లోక్‌అదాలత్ ద్వారా ఇప్పటివరకు 58 కేసులు పరిష్కారమైనట్లు, ఎన్నికల సమయంలో 300 లీటర్ల మద్యాన్ని పట్టుకుని సీజ్ చేసి, 11 వాహనాలను కూడా సీజ్ చేసినట్లు, 25 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ కేసులను కూడా లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.



సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ఉండవల్లి : అల్లంపూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు అన్నారు. గురువారం మండలంలోని బైరాపురం, బసాపురం గ్రామాల్లోని ప్రజా పాలన వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సహకారంతో ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లోని సమస్యలపై ఎమ్మెల్సీ స్పందించినట్లు వీలైనంత త్వరలో బ్రిడ్జ్ , సీసీరోడ్డు , బీటీ రోడ్డు పనులు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు బైరాపురం ఎంపీటీసీ భర్త సత్యనారాయణ తెలిపారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు వాగ్దానాలను నెరవేర్చకు ప్రజాపాలన ద్వారా అధికారులను ప్రజల దగ్గరికి తీసుకొచ్చి సమస్యల పైన దరఖాస్తు చేసుకున్నందుకు అవకాశం కల్పించిందని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వారం రోజుల పార్టీ కార్యక్రమం ఉన్నట్లు దూర ప్రాంతాల నుంచి అందుబాటులో లేనివారు కూడా పంచాయతీ కార్యదర్శికి సమర్పించవచ్చని తెలిపారు. రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నదని తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యా విజయుడును పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. బసాపురం గ్రామంలో 194 రేషన్ కార్డులు బైరాపురం గ్రామంలో 450 కార్డులు ఉన్నట్లు తెలిపారు. మానవపాడు మండలంలోని గోగులపాడు చంద్రశేఖర్ నగర్ గ్రామపంచాయతీలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని రెండు టీంలు ఏర్పాటు కావడం తహసీల్దార్ వారి టీం మండల అభివృద్ధి అధికారి రమణారావు టీం పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 542 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి , ఎంపీడీవో అంజిరెడ్డి, తహసీల్దార్ వెంకట్రావు, మండల పంచాయతీ అధి కారి పద్మావతమ్మ , పంచాయతీ కార్యదర్శులు , సిబ్బంది, సర్పంచులు శివ నాయుడు, భాస్కర్,ఎంపీటీసీలు, కార్యకర్తలు , స్థానికులు పాల్గొన్నారు.



గట్టు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తుమ్మలచెర్వు గ్రామంలో ఎంపీపీ జె. విజయ్ కుమార్ ఆరు గ్యారంటీల పథకం దర ఖాస్తు ఫారాన్ని లబ్ధిదారులకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు పథకాలైన మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహజ్యోతి పథకం, చేయూత పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలని నింపి సంబంధిత అధికారులకు అందజేసి దరఖాస్తు రశీదును తీసుకొని జాగ్రత్తగా భద్రపరుకోవాలని సూచించారు. దరఖాస్తు చేస్తున్న సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే కౌంటర్ దగ్గర ఉన్న అధికారిని అడిగి సంబంధిత పత్రాలను జతపరిచి ప్రతి ఒక్కరూ దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత జగదీశ్వర్ రెడ్డి , ఉపసర్పంచ్ రఘుపతి రెడ్డి, ఎంపీటీసీ కే నర్సింలు , మండల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ ధనుంజయ, పంచాయతీ కార్యదర్శి కురుమయ్య , గ్రామ పెద్దలు , యువకులు ప్రజలు పాల్గొన్నారు.

మల్దకల్: మండలంలోని మంగంపేట గ్రామంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీడీవో కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రజాపాలన కార్యక్రమంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. . మహాలక్ష్మి, రైతుభరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల కోసం అందులోనే వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ఇంటి యజమాని పేరు, పుట్టిన తేదీ, సామాజిక వర్గం, ఆధార్, రేషన్ కార్డు, మొబైల్ నంబరు, వృత్తి, చిరునామా, కుటుంబ సభ్యులందరి వివరాల వంటి పది అంశాలను పూరించాలని సూచించారు. ఆ తర్వాత అభయహస్తం గ్యారంటీ పథకాల్లో దేనికి దరఖాస్తు చేస్తున్నారో వాటికి టిక్ చేయాలని దరఖాస్తులను అధికారులు స్వీకరించాలని పేర్కొన్నారు.

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండలంలోని



ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల మన్ననలు పొందేల నిర్వహించాలని ధరూర్ మండల జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం ధరూర్ మండలం జాంపల్లి గ్రామంలో సర్పంచ్ గణపతి అధ్యక్షతన జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ నజ్మునిషాబేగం ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ 6 గ్యారంటీలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగి పంటలకు పెట్టుబడి సాయం కిందా రైతు భరోసా పథకం ద్వార రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని స్పెషల్ అధికారికి, ఎంపీడీవోకు ధరూర్ జెడ్పీటీసీ వినతి పత్రం అందజేశారు. డబ్బులు జమ చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎకరా లోపే భూమి ఉన్నవారికి డబ్బులు జమ చేసి రైతుబంధు డబ్బులు వేశామని చెప్పడం సమంజసం కాదని, అర్హులైన రైతులకు వెంటనే డబ్బులు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్పెషల్ అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి మండలం నందిన్నెలో..



గద్వాల నియోజకవర్గం కేటీదోడ్డి మండలంలోని నంది న్నె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్ర మంలో భా గంగా ఆరు గ్యారంటీల పథ కం దరఖాస్తు ఫారాన్ని లబ్ధిదా రులకు అందజేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. నంది న్నె గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశ్వరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు పథకాలైన మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహజ్యోతి పథకం, చేయూత పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలు నింపి సంబంధిత అధికారులకు అందజేసి దరఖాస్తు రశీదును పొంది జాగ్రత్తగా భద్రపరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోలి గ్రామ పెద్దలు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేటటౌన్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. ప్రతి ఊరు, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రజల వద్దకే అధికారులు వచ్చారని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు జరిగిందని, ఇక మిగిలిన 5 గ్యారంటీల అమలు కోసం ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గురువారం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమకు ప్రభుత్వ పథకాలు అందుతాయా? లేదా? అనే అనుమానం ఎవ్వరూ పెట్టుకోవద్దని, అందరికీ సంక్షేమ ఫలాలు అందించి తీరుతామని హామీ ఇచ్చారు. ఒకే దరఖాస్తులో 5 గ్యారెంటీ పథకాలు ఉన్నాయని, వాటిలో ఎవరికి ఏది కావాలో దాని ముందు టిక్ చేసి, తప్పులు లేకుండా దరఖాస్తును నింపి ఇవ్వాలని అన్నారు. దరఖాస్తులతో పాటు సంబంధిత ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ జిరాక్స్ పత్రాలను జత చేసి అధికారులకు అందజేయాలని సూచించారు. అన్ని పథకాలకు అర్హత కలిగి ఉంటే అన్నింటికీ టిక్ చేసి ఇవ్వాలన్నారు. దరఖాస్తు నింపే క్రమంలో ఎలాంటి సందేహం ఉన్నా అక్కడి అధికారులను సంప్రదించాలన్నారు. మున్సిపాలిటీలోని 24 వార్డులతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గురువారం నుంచి వచ్చే నెల 6 వరకు ఈ ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు ఐదు గ్యారెంటీ ల కోసం తమ తమ పరిధిలో ఉండే అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. చాలా చోట్ల రేషన్ కార్డుల కోసం ప్రజలు అభ్యర్థిస్తున్నారని, 5 గ్యారెంటీలతోపాటు రేషన్ కార్డు కోసం కూడా తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకొని ఆయా గ్రామాలు, వార్డులలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అందజేసి వాటికి కూడా తప్పనిసరిగా రసీదు పొందాలని సూచించారు. మండలంలోని కొల్లంపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గుడిసెలలో నివసిస్తున్న వారు ఉంటారని, వారికి పక్కా ఇల్లు ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని, వారికి సమీపంలో ఉండే వాళ్ళ ఇందిరమ్మ పథకం గురించి తెలిపి వారితో దరఖాస్తు చేయించేందుకు చొర చూపాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే చదువురాని వాళ్ళు, వృద్ధులు, వికలాంగులకు ఆయా గ్రామ, వార్డులలో ఉండే యువతి, యువకులు దరఖాస్తులు నింపి మానవతను చాటుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ధన్వాడ, మరికల్ మండల కేంద్రాలలోనూ ఎమ్మెల్యే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆయా గ్రామ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదు గ్యారంటీల అమలు కోసం చేపట్టిన ఈ దరఖాస్తుల స్వీకరణ ఒక్క రోజులోనే ముగిసి పోదని, ఇంకా ఆరు రోజుల పాటు కొనసాగుతుందని, తొలి రోజు దరఖాస్తు చేసుకోని వారు మిగతా రోజులలో చేసుకోవాలన్నారు. రేషన్ కార్డు , భూవివాదం , తదితర సమస్యలపై ప్రత్యేక కౌంటర్లలో తెల్ల కాగితంపై రాసి ఇస్తే , వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారన్నారు. అంతకు ముందు దామరగిద్ద మండలంలోని కానుకూర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి,దరఖాస్తుల స్వీకరణను దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఆయా అవార్డుల ప్రజలు, కౌన్సిలర్ సలీం మరియు కొల్లంపల్లి గ్రామంలో పాల్గొన్న అధికారులు ఎమ్మార్వో రానా ప్రతాప్ సింగ్,ఎంపీడీవో వెంకటయ్య, మెడికల్ ఆఫీసర్ నర్సింగ రావు సాగరి, జెడ్పి సీఈవో, గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపిటిసి, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

దరఖాస్తుల స్వీకరణ..

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్ 24 లో గురువారం ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమానికి ఇన్చార్జి అజీమ్ వార్డు కౌన్సిలర్, అంగన్వాడీ టీచర్లు టీ.అరుణ, నిర్మల,ఆశా వర్కర్లు ఎస్.లక్ష్మి, డీ.భాగ్య, మమత, ఆర్పీలు జి.సుజాత హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.చాలామందికి దరఖాస్తు ఫారాలు లేక ఇబ్బందులకు గురయ్యారు. దరఖాస్తు ఫారాల కోసం వార్డు ప్రజలు సంబంధిత ఇన్చార్జి అజీమ్ ను సంప్రదిస్తే సరైన సమాధానం చెప్పడం లేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి విధులకు హాజరైన అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, ఆర్పీలకు నీటి వసతి , అల్పాహారం లేక ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు.ఈ విషయంపై సంబంధిత అధికారి అజీమ్‌ను సంప్రదిస్తే ప్రభుత్వపరంగా ఎలాంటి అల్పాహారాలు లేవని ఇంటి దగ్గర తీసుకొని రావాలని తెలిపినట్టు సూచించారు. ఏదిఏమైనా దరఖాస్తు ఫారాలు లేక వార్డు ప్రజలు అసహనానికి గురైనట్లు తెలిపారు.

ధన్వాడ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఊరు, ప్రతి



నారాయణపేటలో..

ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ అందోళన చెందవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే ప్రజలవద్దకే అధికారులు వచ్చారని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు జరిగిందని, ఇక మిగిలిన ఐదు గ్యారంటీల అమలుకు ప్రజా పాలన కార్యక్రమంలో ధన్వాడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభను నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరూ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సునీత, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కె గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వినీతమ్మ, సూర్య మోహన్ రెడ్డి, జె మల్లయ్య, సురటి హరితేజ, కాటే కొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు బి వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్, జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య, కేడిఆర్ వార్డ్ మెంబర్ కె నాగరాజు ,రామకృష్ణారెడ్డి, పి రాఘవేందర్, పి తిరుపతయ్య, పి రామకృష్ణ, గోరకాజా, యువక మండల ఆధ్వర్యంలో పేదలకు దరఖాస్తు ఫారాలు నింపడానికి ముందుకొచ్చినందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ,ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రంతో పాటు ఎర్గట్ పల్లి, సమస్త పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు , పంచాయతీ కార్యదర్శిలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కేంద్రాలను తనిఖీ..

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఊట్కూర్ మండల కేంద్రంలో మొదటిరోజు జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకుంటున్న దరఖాస్తు కేంద్రా లను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ డిప్యూటీ జెడ్పి సీఈవో జ్యోతి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు ప్రత్యేక అధికార బృందానికి పలు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారుల బృందం స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , పంచాయత్ కార్యదర్శి సుమారెడ్డి , ఏపీఎం నిర్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- అదనపు కలెక్టర్

కోస్గి : గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన పేద వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని మున్నూరువాడలోని మోడలింగ్ కేంద్రంలో అభయహస్తం ప్రజాపాలన సభకు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఐదు పథకాలపై వివరించారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం జనవరి ఆరవ తేదీ వరకు కొనసాగనున్నదని అన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 7,8 వార్డులలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, కమిషనర్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



కోస్గిలో..



మరికల్‌లో..



నారాయణపేటటౌన్‌లో..

'ప్రజాపాలన' కార్యక్రమం ప్రారంభం : జెడ్పీ చైర్‌పర్సన్

జోగులాంబ గద్వాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల పతాకాల అమలు కోసం అధికారులు ప్రజలవద్దకే వచ్చి ప్రజాపాలన అందిస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల్ జిల్లా లో గద్వాల్ మండలం బీరెల్లి, లత్తి పురం, జమ్మిచేడ్, వెంకం పేట ,ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. ఇచ్చిన హామీలలో రెండు పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల వద్ద కే అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఐదు పథకాల కోసం ఒకే దరఖస్తును ప్రభుత్వం ఖరారు చేసిందని,అందులోనే వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అధికరులే తమ దరఖాస్తులను రాసుకుంటారని ఎవరికి ఇబ్బంది లేకుండా ప్రతి ఒకరికి పథకాలను అందేవిధంగా ఉంటుంది అన్నారు. ఎమెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తు ఫారాన్ని లబ్దిదారులకు అందజేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలైన మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహజ్యోతి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గురువారం నుంచి వచ్చే నెల 6వరకు ప్రజలు దరఖాస్తులు ఇవ్వొచ్చని, ఒకవేళ అందుబాటు లో లేని వారు ఈ వారంరోజుల్లో ఉదయం నుంచి



సాయంత్రం వరకు ఆయా వార్డులలో ఉన్న అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీ సీఈఓ కాంతమ్మ, మున్సిపల్ కమి షనర్ నరసింహ , తహసిల్దార్ నరేందర్, అధికా రులు , ప్రజప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం అలంపూర్ మండలకేంద్రంలో అధికారులు ప్రారంభించారు. ప్రజల నుంచి అధికా రులు దరఖాస్తులను స్వీకరించారు. అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు నందు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ సిహెచ్. శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సహకరించాలని



సూచించారు. మండలంలోని జిల్లాలపాడు గ్రామంలో తహసీల్దార్ మంజుల, కాశీపురం గ్రామంలో ఎంపీఓ చంద్రకళ హాజరై దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్, కమిషనర్ నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు జయలక్ష్మి, ఇంతియాజ్ అలీ, కో ఆప్షన్ సభ్యులు వెంకటలక్ష్మి, ఏఈ మేఘనాథ్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు బాసటగా నిలవాలి : అదనపు ఎస్పీ

జోగులాంబ గద్వాల : పోలీస్ సిబ్బంది విది నిర్వహణతో పాటు తాము పొందే జీతాలతో కుటుంబ భవిష్యత్, పిల్ల చదువులకు కొంత జీతంను ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకొని సేవింగ్ , ఇన్వెస్ట్మెంట్ కుడా చేసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి పోలీస్ సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హల్‌లో కార్యాలయ సిబ్బందికి, సాయుధ దళ సిబ్బందికి ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ తో ఫైనాన్షియల్ ప్లానింగ్ మీద సేవింగ్ , ఇన్వెస్ట్మెంట్‌పై అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు ఎస్‌బీఐ బ్యాంక్ లో శాలరీ అకౌంట్ ఉండడం ద్వారా పోలీస్ శాలరీ పాక్యేజీ అకౌంట్ ద్వారా పొందే బెనిఫిట్స్‌పై సిబ్బందికి తెలియజేశారు. వచ్చిన జీతాలలో కొంత అమౌంట్ ను సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్, పబ్లిక్



ప్రోవైడెంట్ ఫండ్స్ లలో ఇన్వెస్ట్మెంట్ చేయటం ద్వారా పొందే ప్రయోజనాలు, పిల్లల చదువులకు, భవిష్యత్‌కు ఉపయోగపడే సుకన్య సమృద్ధి యోజన స్కీమ్, స్మార్ట్ స్కాలర్ ఇన్వెస్ట్మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది తమ పిల్లల భవిష్యత్ ను, రాబోయే రోజులలో ఖర్చులను దృష్టిలో ఉంచుకుని తమకు వచ్చే జీతాలతో కొంత అమౌంట్‌ను ఫైనాన్సియల్ ప్లానింగ్ చేసుకొని ఇన్వెస్ట్మెంట్ చేసుకోవడం ద్వారా తమ కుటుంబాలు భవిష్యత్‌లో ఆర్థిక సమస్యల రాకుండా అధిగమించవచ్చు అనీ, అందుకు ఎస్‌బీఐ వారు పోలీస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా మంచి బెనిఫిట్స్‌ను అందిస్తున్నారని పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ వేంకటేశ్వర్లు, సాయుధ దళ డీ ఎస్పీ ఇమ్మనియోల్, కార్యాలయ ఏ ఓ సతీష్ , ఎస్‌బీఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ అనిల్ రాజు, బ్రాంచ్ మేనేజర్ ఎండీ .బాబా,సాయుధ దళ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నారాయణపేటటౌన్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కేంద్రంలోని సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు సదాశివరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు జి. సుధాకర్, బండి వేణుగోపాల్, రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎండి సలీం, మహేష్, ప్రసాద్ గౌడ్, వకీల్ సంతోష్, కోనంగిరి హనుమంతు, లిక్కి రఘు, బోయశరణప్ప, బోయ రమేష్, మహమూద్ కురేషి, యూసుఫ్ తాజ్, బండి ఆనంద్, కురువ మనోజ్, అఖిల్ రెడ్డి,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భవ దినోత్సవం మండలం కేంద్రమైన ఊట్కూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విఘ్నేశ్వర్ రెడ్డి ఊట్కూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగం మండలం కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు కొక్కు శంకర్ ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి మోహన్ రెడ్డి కో ఆప్షన్ నెంబర్ శబ్బు. మైనార్టీ కాంగ్రెస్ సీనియర్ మండల నాయకులు బషీర్ సాబ్ జలాల్. దత్తు. రవికుమార్. తదితరులు పాల్గొన్నారు

ఏఐసీసీ ప్లీనరీలో ఎమ్మెల్యే

ఊట్కూర్ : నాగపూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ప్లీనరీ సమావేశంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వినోద్ చారీతో పాటు మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

నీటి ట్యాంకర్ల ఏర్పాటు

మల్దకల్: మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భక్తులకు నాలుగు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు మేనేజర్ గంగాధర్ శుక్రవారం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని యూబీఐ మల్దకల్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి అవసరాలకు నాలుగు ట్రాక్టర్ల ద్వారా వారం రోజులపాటు నీటిని అందిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో తాగునీటి ట్యాంకర్లకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గంగాధర్, అకౌంటెంట్ నాగేందర్, ఆర్డిఓ శివశంకర్, క్యాషియర్ అచ్యుత్, సిబ్బంది వెంకటమ్మ, రామాచారి, నాగరాజ్ తో పాటు నాయకులు మధుసూదన్ రెడ్డి, నరేందర్, దామ రామకృష్ణ, చంద్రశేఖర రావు, దామ రామకృష్ణ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి

ధరూర్ : మండలంలోని ఓబులోన్‌పల్లిలో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ వైస్‌ఎంపీపీ, సుదర్శన్ రెడ్డి, మహిళా నాయకురాలు, రాధమ్మ, నాయకులు, విజయ రెడ్డి, నాగన్న, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఊట్కూర్ : మండలంలోని ఓ బ్లాపూర్ గ్రామానికి చెందిన యువకుడు రాజు మృతి చెందడంతో మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు శ్రీహరి సోదరుడు శేషగిరి మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల నిమిత్తం ఐదు వేల ఆర్థిక సాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణ పేట
శుక్రవారం | డిసెంబర్ 29,2023 | www.navatelangana.com

కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన ఉప్పరి రాములు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు అజ్జకొలు గొల్ల శ్రీని వాసులు గ్రామ నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించారు.ఉప్పరి రాములు భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యానిచ్చారు.వీరి వెంట నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దేవేంద్ర,జయచందర్, సుదర్శన్ గౌడ్, జూరాల రాములు, కొండన్న,శివశంకర్, ప్రభాకర్, గోపాల్, కురుమన్న తదితరులు ఉన్నారు.

నేడు ఖిల్లా ఘనపూర్ మండలంలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపూర్ మండలంలో శుక్రవారం పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఖిల్లా ఘణపురం మండలం సల్కలాపురం, అప్పారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, నాయకులు పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఉదయం 8 గంటలకు సల్కలాపురం గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొంటారు. 10 గంటలకు అప్పారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే పాల్గొననున్నారు. కావున ఖిల్లా ఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గొప్పల కొరకు ప్రజలను ఇంత హింసించడం సరికాదని

- ఆన్‌లైన్‌లో ఉన్నా గాని మళ్లీ కావాలి
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త రవీందర్రావు

నవతెలంగాణ - ఉప్పునుంతల



గొప్పల కొరకు ప్రజలను ఇంత హింసించడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త రవీందర్రావు అన్నారు. నూతన ప్రభుత్వము 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజల తోటి కుటుంబ సభ్యుల వివరాలు తీసుకోవడం జరుగుతుంది కానీ నూతన తెలంగాణ ఏర్పడ్డ కొన్ని రోజులకే అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతి కుటుంబానికి సకుటుంబ సర్వే చేయించి ప్రతి కుటుంబంలో ఉన్న వివరాలు తీసుకోవడం జరిగింది. అప్పటి పూర్తి వివరాలు అన్ని ఆన్లైన్ లో ఉన్నా గాని మళ్లీ కావాలి అని చెప్పి ప్రజలను మభ్య పెట్టడానికి ప్రతి గ్రామం నుండి మళ్ళీ జిరాక్స్ ల పేరుతో ఆధారాలు తీసుకోవడం జరుగుతుంది. అప్పుడు తీసుకున్న కుటుంబ సర్వే రిపోర్ట్స్ తీసుకున్న డేట్ నుండి 18 సంవత్సరాల వరకు పనికొచ్చే విధంగా కేసీఆర్ ఆరోజు ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది కానీ మరి ఇప్పుడు ప్రజల నుండి వివరాలు తీసుకోవడం ఇది సమాజసం కాదు ఆధార్ కార్డు నెంబరు పాస్బుక్ నెంబరు కుటుంబం ఉండే సభ్యులు మరియు ఉద్యోగస్తులైన గాని వారి అన్ని డీటెయిల్స్ ఇవ్వడం జరిగినది అప్పటినుండి ఇప్పటివరకు నూతనంగా ఎవరైతే జన్మించినవారైతే వారి డీటెయిల్స్ ఇస్తే సరిపోతది కానీ ఈరోజు పెద్ద మొత్తంలో ఏదో చేస్తున్నమని చెప్పేసి గొప్పల కొరకు ప్రజలను ఇంత హింసించడం సరికాదని చెప్పేసి మండల బి ఆర్ఎస్ పార్టీ తరఫున మేము కోరడం జరుగుతుంది ఇదివరకే ఇస్తామన్న రైతుబంధు ఇంతవరకు ఇవ్వలేదు ఆసరా పింఛన్లు ఇవ్వలేదు ప్రజలు అయోమయంలో ఉన్నారు. కనుక దాన్ని వృద్ధులు వాటితోనే జీవనోపాధి కొనసాగిస్తూరు కనుక పింఛన్లు త్వరలో చెల్లించలి అదేవిధంగా వ్యవసాయ నాట్లు వేసుకున్న టైం వచ్చింది ఇంతవరకు రైతుబంధు పైసలురాలేదు రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. నాటుకోవడానికి కూలీలకు పైసలు డీఏపీ బస్తాలకు పైసాల్ లేవు కనుక వారికీ కూడా త్వరగా ఇచ్చే విధంగా చూడాలి అదేవిధంగా ఏ ఒక్కరి వద్దా ఇప్పుడు తీసుకున్న అప్లికేషన్లు బ్యాంక్ అకౌంట్ నెంబర్ అడుగుతలేరు మరి ఏ విధంగా వారికిపతకాలు పంపిణీ చేసి పైసలు అకౌంట్ లో ఎస్తారా లేకపోతె నగదు పంపిణీ చేస్తారని అని కూడా ప్రజలలో అయోమయంగా ఉంది దాని మీద కూడా స్పష్టత రావాలని చెప్పేసి కోరుచున్నాము నూతన ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 100 రోజుల్లో చేస్తామని చెప్పేసి చెప్పిన ఈ ఆర్ గ్యారంటీలో వంద రోజుల్లో పూర్తి చేయాలని చెప్పేసి బి అర్ఎస్ పార్టీ తరఫున కోరడం జరుగుతుంది. ఎవరైతే గ్రామాలలో అప్లికేషన్ పూర్తి చేసి ఇయ్యాల అనుకున్న వారికి ఒక రెండు రోజుల ముందే అప్లికేషన్ పారాలు ఇస్తే వాళ్ళు నిప్పుకొని సమన్వయంగా మొత్తం క్లిష్టంగా రాసుకొని వచ్చి గ్రామపంచాయతీలో మీరు ఏర్పాటు చేసిన కౌంటర్లో ఈయడానికి చాలా వీలుగా ఉంటుంది కనుక ప్రతి గ్రామానికి రెండు రోజుల ముందే అప్లికేషన్ ఫామ్ పంపిణీ చేయాలని చెప్పి కోరడం జరుగుతుంది ఇందులో ఏమాత్రం రాజకీయ కోణం లేకుండా ప్రతి ఒక్కరికి అరులైన వారికి పథకాలు అందే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పేసి కోరుచున్నాము ఏమాత్రం ఇందులో రాజకీయ కోణం ఉన్నా గాని మీరు ఇచ్చిన ఆరు పథకాల డిక్లరేషన్ మీద న్యాయస్థానాన్ని గాని లేకపోతే అధికారుల మీద కలెక్టర్ గారివద్దకు గాని సమస్యలు వారి దృష్టికి తీసుక పోవడం జరుగుచున్నది కనుక అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకుఅందే విధంగా చూడాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త రవీందర్రావు గురువారం ఒక ప్రకటనలో కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - మదనాపురం

ప్రతి ఏటా చిన్నారుల అధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణను చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని భారతి ట్యాలెంట్ స్కూల్ కరస్పాం డెంట్ ఎండి ఖాజామైనద్దీన్ తెలిపారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ భారతి ట్యాలెంట్ స్కూల్ లో ఆయా తరగతుల చిన్నారులు, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ని గురువారం నాడు ఆవిష్కరించారు.అందరి ప్రోత్సాహంతో పాఠశాలను ముందుకు నడుపుతూ చిన్నారుల ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నామన్నారు.గురుకులాల్లో,నవోదయాల ఎంపికకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అందరి మన్ననలు పొందుతూ నడుపుతున్న పాఠశాల భారతి ట్యాలెంట్ స్కూల్ అని కొనియాడారు.కార్యక్రమంలో సిబ్బంది రజియా బేగం,సత్యావతి,మమత,అలివేలు,పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

అభయహస్తం తొలిరోజు 21454 దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 20 మండలాల 49 గ్రామపంచాయతీలు, జిల్లాలోని నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట కల్వకుర్తి 4 మున్సిపాలిటీలలోని 86 వార్డుల్లో గురువారం ఉదయం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభయహస్తం పథకాలకు దరఖాస్తుల స్వీకరణ అధికారులు అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల వార్డుల్లో ఉదయం 7 నుంచే ప్రజా పాలన కేంద్రాలకు ప్రజలు భారీగా తరలివచ్చారు.తొలి రోజు జిల్లావ్యాప్తంగా మొత్తం 21454 దరఖాస్తులు వచ్చాయి.ప్రజా పాలన కార్యక్రమానికి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఆర్డీవోలు, తాహసిల్దార్లు ఎంపీడీవోలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు.నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో తొలి రోజు 1660 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి.అచ్చంపేట మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో 1159 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి.కొల్లాపూర్ మున్సిపాలిటీలోని 20 ఎర్డుల్లో 1337 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి.కల్వకుర్తి మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో 1446 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లోని 49 గ్రామపంచాయతీల్లో 15 వేల 8 వందల 52 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి.బిజినపల్లి, తిమ్మాజీపేట, పెద్దకొత్తపల్లి, వంగూరు మండలాలలో నాలుగేసి చొప్పున గ్రామపంచాయతీల్లో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించారు.అచ్చంపేట చారగొండ, ఉప్పునుంతల మండలాల్లో మూడేసి చొప్పున గ్రామపంచాయతీలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అభయహస్తం దరఖాస్తుల వివరాలను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారిని (జడ్పీ సిఈవో) ఉష సేకరించి వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం


బల్మూరులో..

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ 138 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ 138 వ ఆయుర్వేద దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాలకు పోరాటలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఈ భారతదేశానికి స్వతంత్రం వచ్చింది.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, అలాంటి గొప్ప చరిత్ర గల పార్టీ కాంగ్రెస్ పార్టీ నీడలో పనిచేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య మైనార్టీ నాయకులు అత్తర్ కమ్మర్ మియా అనీష్, జిల్లా మైనార్టీ నాయకులు సమ్మద్ మియా, కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా భాస్కర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎల్లయ్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, సేవాదళ్ వెంకటేష్ నాగరాజ్ వెంకటేశ్వర రెడ్డి దిలీప్ అబ్దుల్లా వెంకటేష్ వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ గోపాల్పేట్ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటయ్య వనపర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్ వనపర్తి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ రామ్ రెడ్డి డి విజయ్ డి శివ డి శివ శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అచ్చంపేట : ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న 6 గ్యాలరీల పథకాలు పేదల బతుకులు మారుస్తాయని ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు 12 వార్డులో ప్రతి నిరుపేద కుటుంబాలకు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి లబ్ధి పొందే విధంగా ప్రజాపాలన నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ రామనాథం, జిల్లా కాంగ్రెస్ జర్నల్ సెక్రటరీ రాములు, ఆరిఫ్ , నరేష్ , అవినాష్, శేఖర్, పర్వతాలు, ఇతరులు పాల్గొన్నారు.

బల్మూరు :మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా కాంగ్రెస్ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఎగురవేశారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆదేశాల మేరకు ఈకార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు అనంతవరం మాజీ సర్పంచి నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీ ఖదీర్, ఎం పీటీబల్మూరు మండల్ ఉపాధ్యక్షుడు మషన్న, మండల ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్,మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మైలారం సర్పంచ్ శ్రీనివాస్ మండల నాయకులు గ్రామ నాయకుల పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాజిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మల్లయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి ప్రధాన కార్యదర్శి మాధవులు సీనియర్ నాయకులు ఉస్మాన్ దేవస్వామి నాగ సాయిలు రాఘవేందర్ జంగయ్య మల్లేష్ ముదిరాజ్ లక్ష్మయ్య అనంత చారి వెంకటయ్య వరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.


వనపర్తిలో..


ఉప్పునుంతలలో..

వెల్దండ :కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం జెండాను ఎగరవేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ , వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ , పర్వత్ రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల :ఉప్పునుంతల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ సి, వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కట్ట, అనంత రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కాలనిలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు మడ్డి తిరుపతయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ శ్రీను,అధ్యక్షులు రాంచంద్రయ్య,సింగిల్ విండో డైరెక్ట్ శ్రీను వాసులు,వార్డ్ మెంబర్స్ భాస్కర్, విరస్వామి, భాస్కర్,యువజన కాంగ్రెస్ యువకులు రాత్లావత్ కృష్ణ,శేఖర్ గౌడ్,గోవింద్ సింగ్, రమేష్, మత్రు, ఖాశిం, సీనియర్ నాయకులు కాదిరే జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి మరియు కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

టెండర్లు మళ్లీ వాయిదా..

- ఈ ఏడాది టెండర్లు జరుగుతాయా..?
- చేసేదేమీ లేక వెనుదిరిగిన వ్యాపారులు.
- ఆలయ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులు.



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే టెండర్లు ఈ సంవత్సరం మాత్రం అధికారుల అలసత్వం పట్టింపు లేని ధోరణి మూలంగా ముచ్చటగా మూడోసారి టెండర్లు వాయిదా పడడం విశేషం. గత సంవత్సరం టెండర్లు దక్కించుకున్న వ్యాపారులు ఇప్పటివరకు పూర్తి డబ్బులు చెల్లించలేదని రెండు పర్యాయాలు వాయిదా వేసిన ఆలయ నిర్వహణ అధికారులు గురువారం నిర్వహించాల్సిన టెండర్లు కూడా వాయిదా పడడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. టెండర్ల ప్రక్రియ.. నాన్న పులి అన్నచందంగా వారానికోసారి.. మూడుసార్లు ముహూర్తాలు పెట్టిన అధికారులు ట్రెండర్లు పూర్తి చేయకపోవడం ఆలయ నిర్వహణ అధికారుల అసమర్థతకు నిదర్శనం అని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. టెండర్లు దక్కించుకునేందుకు వచ్చిన కొంతమంది వ్యాపారులు టెండర్ల నిర్వహణ పూర్తి కాకపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. ఈ సంవత్సరం ఆంజనేయ స్వామి ఆలయంలో టెండర్లు పూర్తయ్యేనా అని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్వామి వారి ఆలయంలో అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఆలయ అధికారులు సిబ్బంది పనితీరు సక్రమంగా అమలు చేయక పోవడం మూలంగా ఇలాంటి దుస్థితి దాపురించిందని పలువురు భక్తులు వాపోతున్నారు. గురువారం నిర్వహించిన టెండర్లలో వ్యాపారులు గత సంవత్సరం నిర్వహించిన టెండర్ల కంటే తక్కువ వేలంపాట పాడడం మూలంగానే టెండర్లు వాయిదా వేసినట్లు పలువురు భక్తులు తెలిపారు. కొబ్బరికాయలు, లడ్డు ప్రసాదాలు, పూజా సామాగ్రి గత సంవత్సరం కంటే 40శాతం తక్కువ వేలం పాట పాడడంతో టెండర్లు వాయిదా వేసినట్లు పలువురు భక్తులు పేర్కొన్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఎంతో కొంత ఎక్కువ వేలంపాట పాడిన వారికి టెండర్లు ఇవ్వడం ఆనవాయితీ. కాగా ఈ ఏడాది గత సంవత్సరం కంటే తక్కువ వేలం పాట పాడడంతో అధికారులు చేసేదేమీ లేక టెండర్లు వాయిదా వేసి ఇట్టి నివేదికలు పై అధికారులకు పంపించి సరైన నిర్ణయం తీసుకుంటామని తెలుపడంతో వ్యాపారులు వెనుతిరిగారు. ఈ సంవత్సరం టెండర్లు నిర్వహిస్తారో లేదో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీణాదరి, ఈవో శ్రీనివాస్ రెడ్డి, ఆలయ సిబ్బంది, ఎస్సై లెనిన్, పలువురు వ్యాపారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు

వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ వనపర్తి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తోందని, అర్హులైన లబ్ధిదారులు అందరికీ పథకాలు అందిస్తామని వనపర్తి నియోజకవర్గం శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం నుంచి ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమంలో భాగం మధ్యాహ్నం పెబ్బేరు మున్సిపాలిటీ లోని ,9వ వార్డు భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శాసన సభ్యులు అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ తో కలిసి పాల్గొన్నారు. అంతకుముందు వనపర్తి రోడ్డు లోని ఫంక్షన్ హాల్ నుండి భారీ ర్యాలీగా వచ్చిన శాసన సభ్యులు అభయ హస్తం దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఆరు గ్యారంటిల్లో ప్రమాణ స్వీకారం చేసిన 48 గంటల్లోనే రెండు గ్యారంటీ లు అమలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజాపాలన పేరుతో ప్రజల వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామనీ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డులు లేని వారు తెల్ల కాగితం పై దరఖాస్తు రాసి ఇవ్వాలని సూచించారు. గ్యారంటీ లతో పాటు మరే సమస్య ఉన్నా దరఖాస్తులు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులు ఆయా గ్రామాలకు తాను స్వయంగా వచ్చి ఇస్తానని, క్యాంపు ఆఫీస్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అభయ హస్తం ఫిర్యాదులు చేసేందుకు వచ్చే లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ మాట్లాడుతూ ఈరోజు నుండి జనవరి 6వ తేదీ లోగా సెలవు దినాల్లో తప్ప మిగిలిన రోజుల్లో ఉదయం 8 నుండి 12గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందన్నారు. అందువల్ల ఆందోళన పడకుండా అర్హత కలిగిన వారు అందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆది శేషు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. 9వ వార్డు కౌన్సిలర్ అశ్విని సత్యానారాయణ, మున్సిపల్ కమిషనర్ కే. ఆది శేషు, ఇతర వార్డుల కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు,అమరచింత మండల కేంద్రాలు, గ్రామాలలో గురువారం ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైంది. ఆత్మకూరు మండల కేంద్రంలోని వివిధ వార్డులలో, మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో మండల తాసిల్దార్ రాజు ప్రారంభించారు. అమరచింత మండలంలోని చంద్ర నాయక్ తండ నందు మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా ప్రారంభించారు.ఇట్టి ప్రభుత్వ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కూడళిలో అమరవీరుల విగ్రహాలను ఏర్పాటు చేయండి

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి ప్రధాన కూడలిలో మారోజు వీరన్న, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, కాసోజు శ్రీకాంతాచారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు పరమేశ్వర చారి గురువారం వినతి పత్రం అందజేశారు. తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన విశ్వబ్రాహ్మణ జాతిని తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం గుర్తించలేదన్నారు. గతంలో రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు మారోజు వీరన్న చేపట్టారన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు నిధులు నియామకాలు లెక్కలు చెప్పి తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాదేమో అని.. తన ఆత్మబలిదానంతోనైనా తెలంగాణ ఏర్పడుతుందని ఉద్యమం నీరు గారె సమయంలో కాసోజు శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో పెట్రోల్ పోసుకొని ఆత్మబలిదానం చేసుకున్న వ్యక్తి అని గుర్తు చేశారు. అలా త్యాగాలు చేసిన వారి విగ్రహాలను వనపర్తి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ ముగ్గురి విగ్రహాలు వనపర్తి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలన్నారు. విశ్వబ్రాహ్మణ లు నివసించడానికి ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. కుల వృత్తి చేసుకునేవారికి 50 సంవత్సరాలు దాటిన వారందరికీ పెన్షన్ ఇవ్వాలని వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన ప్రతి మండలంలో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలరు పి.బ్రహ్మాచారి బ్రహ్మంగారి గుడి అధ్యక్షులు .వి . చెన్నయ్య ఆచార్యులు, ఐక్య సంఘం రాష్ట్ర నాయకులు.డి. రాము ఆచారి, ఎన్. సత్యనారాయణ చారి, ఎస్. మాధవాచారి. కే .సంతోషా చారి, కిరణా చారి, వేణుగోపాల చారి పాల్గొన్నారు.

అధికారుల చుట్టూ తిరిగాల్సిన పని లేదు : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఊరుకొండ



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంతో ప్రజలకు ఏ సమస్య వచ్చినా అధికారుల చుట్టూ.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని.. గ్రామస్థాయిలోనే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి, మాదారం గ్రామాలలో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొని పనులు ప్రారంభించారు. రాచాలపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. మాదారం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించి.. మాదారం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి నుంచి ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వాటికి గ్రామస్థాయిలో పరిష్కారం దొరుకు తుందని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ యొక్క ఫిర్యాదులను అధికారులకు అందజేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాదారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, రాచర్ల పల్లి సర్పంచ్ విజయమ్మ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, సర్పంచులు వీరెడ్డి పర్వత్ రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, రమేష్ నాయక్, వీరస్వామి, గోపీనాయక్, అయూబ్ పాష, గోపాల్ రెడ్డి, సుధర్శన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సత్యం రెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రయ్య శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, సమ్మీ, మల్లేష్, యాదయ్య, అషు, మనోహర్ రెడ్డి, బంగారయ్య, జంగయ్య శంకర్, రామ్ గోపాల్ రెడ్డి, మహేష్, రమేష్, తిరుపతయ్య, రాజు, శ్యామ్, జగదీష్, శివకుమార్, వెంకటయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కారు అద్దాలు పగలగొట్టి నగదు చోరీ.

నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆగి ఉన్న కార్లో నుంచి నగదు చోరీ చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాంకులో నుంచి 1,50,000 డ్రా చేసుకొని కారులో ఉంచారు బస్టాండ్ ఆవరణలో టీ తాగుతుండగా గుర్తు తెలియని దుండగులు అద్దం పగలగొట్టి నగదును చోరీ చేశారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.